# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 08, ఆగష్టు 2024 | 16 పేజీలు




2వ పేజీలో...

## ఇందిరమ్మ రాజ్యం తెస్తాం - రైతును రాజును చేస్తాం

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



2 లో..

### కబ్జాదారుల ఆగడాలకు

# రైతు బలి

- పెట్రేగిపోతున్న భూకబ్జాదారులు
- పట్టించుకోని పోలీసులు
- ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో వరస సంఘటనలు
- సంచలనం కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు

ఖమ్మం రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త: భూకబ్జాదారుల ఆగడాలకు ఖమ్మంజిల్లాలో మరో రైతు బలి అయ్యాడు. జులై 2న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం పొద్దుటూరులో భూ కబ్జాదారుల ఆగడాలకు బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మరవకముందే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న



16 లో..

### భద్రాచలం

# జలమయం

- రోజంతా వానజోరు
- నీటితో నిండిన పుణ్యక్షేత్రం
- రామాలయం పరిసరాలు జలమయం
- భద్రాద్రిలో జనజీవనం అస్తవ్యస్తం
- పెరుగుతున్న గోదావరి
- పొంగుతున్న వాగులు

భద్రాచలం, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం జలమయం అయింది. ఈ సారి వరదతో కాదు .. వర్షపు నీటితో .. కుండ పోతగా కురిసిన వర్షంతో పట్టణం నీటితో నిండిపోయింది. రామాలయం పరిసరాలు సైతం వాన నీటితో మోకాళ్ళలోతు నీటిలో నడవాల్సిన పరిస్థితి దాపురించింది. సమీప దుకాణాలు, ఇండ్లు వాననీటితో జలమయం అయ్యాయి. శివారు లోతట్టు కాలనీలు వర్షపు నీటితో అతలాకుతలంగా మారాయి. గతంలో చూడనంత వాన కురవడంతో పట్టణం తడిసి ముద్ద అయ్యింది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మరోవైపు గోదావరి వరద పెరుగుతోంది. ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మళ్ళీ భద్రాద్రికి వరద ముప్పు పొంచి ఉంది. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వానలతో జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి.



16లో...

## ఉపముఖ్యమంత్రి భట్టితో కూనంనేని భేటీ

- కేటీపీఎస్, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, ఆగస్టు 7 – ప్రభాతవార్త: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు భేటీ అయ్యారు. ప్రగతి భవన్‌లోని విక్రమార్క ఛాంబర్‌లో బుధవారం భేటీ అయిన కూనంనేని నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పాటు లేఖలు అందించారు. ఈ మేరకు భేటీ అంశాలను మీడియాకు వివరించారు. పాల్వంచ థర్మల్ విద్యుత్ కర్మాగారంలో ఇటీవల తొలగించిన ఏ,బీ,సీ ప్లాంట్ల స్థానంలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని



9వ పేజీలో...

## నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త : గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలను వారి పిల్లలుగా భావించి, వృత్తిపట్ల నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, నగరంలోని అల్లిపురంరోడ్, చావా రామయ్యనగర్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ చేశారు.




# కబ్జాదారుల ఆగడాలకు రైతు బలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాలో భూ కబ్జాదారుల దాటికి సన్న,చిన్నకారు రైతు ఏలేటి వెంకటరెడ్డి(46) తన పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంటున్న రైతుల ఆత్మహత్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రం సంచలనం కలిగిస్తున్నాయి.

**రైతు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...**

ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకటరెడ్డి, భూపాల్‌రెడ్డి అనే అన్నదమ్ములు ఉన్నారు. వీరి వాటాకు వచ్చిన భూమిలో వెంకటరెడ్డి తమ్ముడు భూపాల్‌రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్నకు ఎకరం భూమిని విక్రయించాడు. డబ్బులు చెల్లింపులో అలసత్వం వహించి విడతల వారీగా చెల్లిస్తూ భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా గుట్టుచప్పుడుగా ప్రాంసరీ నోట్, అగ్రిమెంట్ పత్రాలపై సంతకాలు తీసుకొని గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సరిహద్దుల విషయంలో మరో మారు తప్పుడు పత్రాలు సృష్టించి సంతకాలు తీసుకొని ఆ భూమిని తన వశం చేసుకునేందుకు ప్రయత్నించాడు. వీరన్న ఆగడాలు తట్టుకోలేక భూపాల్‌రెడ్డి తీవ్ర



మనస్థాపానికి గురై 2021లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈక్రమంలో జాటోతు వీరన్న కొనుగోలు చేసిన భూమి సాగుకు అనుకూలంగా లేదని భావించి, భూపాల్‌రెడ్డి అన్న వెంకటరెడ్డి భూమిని దాదాపు అర ఎకరం మేరా సరిహద్దు భూమిని కబ్జా చేసి సాగు చేయటం ప్రారంభించాడు. దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన వెంకటరెడ్డిపై ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయించాడు. పలు దఫాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. వీరన్నపై పోలీసులు పలు సెక్షన్ల కింద గతంలో కేసులు నమోదు చేశారు. ఈ వివాదంలో ఇరువురు కూడా కోర్టును ఆశ్రయించి ఎవరికి వారుగా పై చేయి సాధించారు. ఈ వివాదం దాదాపు గత 10 సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. సుడో మావోయిస్టుగా పేరు ఉన్న జాటోత్ వీరన్న తరచూ ఏదో ఒక వివాదంలో తలదురుస్తూ దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడే వీరన్నను ఎదుర్కొనే శక్తి వెంకటరెడ్డికి లేకుండా పోయింది. ఈ నెల నాలుగో తేదిన ఆదివారం ట్రాక్టర్ సహాయంతో తను ఆక్రమించిన భూమిని దున్నుతూ పొలం వేసేందుకు వీరన్న సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెంకటరెడ్డి తన పొలానికి వచ్చి చూడగా అప్పటికే ట్రాక్టర్ సహాయంతో వీరన్నతో పాటు అతని కుటుంబ సభ్యులు నాట్లు వేసే పనిలో నిమగ్నమే ఉన్నారు. ఆ పనులను ఆపమని వెంకటరెడ్డి ఎంత వేడుకున్నా కూడా వారు వినలేదు. పోలీసులకు ఫిర్యాదులు అనేకమార్లు చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. మరోవైపు తనపొలం కండ్ల ఎదుటే కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊరుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన వెంకటరెడ్డి తన పొలంలో ఉన్న పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. తన చావుకు జాటోత్ వీరన్న అతని కుటుంబ సభ్యులేనని, పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తన సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నెల 4న పురుగుల మందు తాగిన వెంకటరెడ్డి మూడు రోజులు పాటు ఖమ్మంలోని శ్రీరక్ష ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు. వెంకటరెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు జాటోత్ వీరన్నతో పాటు మరో ఆరుగురుపై 306రెడ్‌విత్, 447,427సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపారు.

**– ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు –**

ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో రైతులు వరసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న కూడా ఇటు పోలీసులు అటు మంత్రులు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోలేకపోవడం తీవ్ర చర్చగా మారింది. నిన్న పొద్దుటూరులో నేడు ఖమ్మం రూరల్‌లో చోటు చేసుకున్న రైతుల ఆత్మహత్యల ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. ఏక్షణాన ఏం జరుగుతుందోనన్న భయంతో ఇటు ప్రజలు అటు అన్నదాతలు ఉన్నారు. పోలీసుల నిర్లక్ష్యానికి, భూ కబ్జాదారుల ఆగడాలకు మరిన్ని ప్రాణాలు పోతాయేమోనని జనం భయంతో వణికిపోతున్నారు. భూకబ్జాదారులను ఉక్కుపాదంతో అణచినప్పుడే కొంతైనా ప్రయోజనం చేకూరుతుంది.

# జర్నలిస్టు వెంకటరెడ్డి మృతికి టీజేఎఫ్ సంతాపం

**వెంకటరెడ్డి మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి**

**టియుడబ్ల్యూజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త**



ఖమ్మంలో వాయిస్ ఆఫ్ వర్ల్డ్ పత్రిక విలేకరిగా పనిచేస్తున్న ఏలేటి వెంకటరెడ్డి(46) మృతిపట్ల టియుడబ్ల్యూజె (టీజేఎఫ్) తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ఒక ప్రకటనలో ప్రగాఢ సాను భూతిని తెలియజేసింది. గత కొన్ని ఏళ్లగా జర్నలిస్టుగా కొనసాగుతున్న వెంకటరెడ్డి ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాలో నివాసం ఉంటు న్నారు. తన భూమిని జాటోత్ వీరన్నతో పాటు మరికొందరు ఆక్రమించారని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్య యత్నానికి పాల్పడి బుధవారం మృతిచెందారన్నారు. ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె(టీజేఎఫ్) డిమాండ్ చేసింది. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల మృతికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి డిమాండ్ చేశారు. భూ వివాదంలో అన్నదమ్ముల ప్రాణాలో బలిగొన్న వ్యక్తిపై పోలీసులు ఉదాసీన వైఖరి అవలంభించడం సరికాద న్నారు. ప్రభుత్వం వెంకటరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సం తాపం ప్రకటించిన వారిలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆది నారా యణ, చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, ఖమ్మ ం ప్రెస్ క్లబ్ సెక్రటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ముత్యాల కోటేశ్వరరావు, జీవన్‌రెడ్డి, సంతోష్, పులి శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, ఉత్కంఠం శ్రీనివాస్, పాషా ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం తెస్తాం - రైతును రాజును చేస్తాం





**15న సీఎం చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టు ప్రారంభం**

**పాలేరు రిజర్వాయర్ నుండి సాగర్ నీరు విడుదల**

**రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ఖమ్మం రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

శ్రీశైలం,నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో రెండు పంటలు పండించుకోవడానికి రెండు కాల్వలకు పుష్కలంగా, కావాల్సిన నీరు ఉన్నట్లు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 2.75లక్షల ఆయకట్టు, 37మండలాల పరిధిలో ఉందన్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో 1.25లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని ఆయన తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంత నీటిని దూరదృష్టితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో కృష్ణ బేసిన్‌లో నీటికి సమస్యలు వస్తే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని సాగుకు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. రూ.80కోట్ల వ్యయంతో ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టినట్లు, ఆగస్టు 15కల్లా పనులు పూర్తి చేసుకొని నీటిని విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు నీరు రాకపోతే,ప్రత్యామ్నయంగా ఏన్కూరు లింక్ కెనాల్‌తో గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దీనితో సుమారు 1.75లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు వందలాది మైనర్ ఇరిగేషన్ వనరులు, లంకాసాగర్‌లకు నీరు అందుతుందని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని దీన్ని చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈనెల 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంభించుకోబోతున్నామన్నారు. దేవుళ్ల దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చిందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం, రైతును రాజు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందించబోతున్నామని ఆయన అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు పంటలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు సన్నవడ్లకు రూ.500ల బోనస్ అందించనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పాలేరు మినీ హైడల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పనిచేయకపోవడంపై కారణాలు అడిగారు. నీరు విడుదల అయ్యే సందర్భంలోగా కేంద్రంలో మరమ్మత్తులు ఉంటే పూర్తి చేసుకొని, ఉత్పత్తికి సిద్దంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మినీ హైడల్ కేంద్రానికి సంబంధించి వివరాలతో సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ వెంకటేశ్వరరావు, హైడల్ స్టేషన్ ఏడిఇ పద్మజ, ఏఇ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి భట్టితో కూనంనేని భేటీ

**(మొదటి పేజీ తరువాయి..)**



ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని, 800 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎంను కోరారు. కేటీపీఎస్‌లో చోటు చేసుకున్న రూ.2 వేల కోట్ల స్క్రాబ్ కుంభకోణంలో పాత్రధారులు, సూత్రధారులు అవినీతిని, అక్రమాలు నిగ్గు తేల్చే విషయంలో జాప్యం చోటు చేసుకుంటోందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి ప్రజల ఆస్తిని కాపాడాలన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని, పీఆర్సీ కోసం చట్టబద్దంగా సమ్మె చేసిన ఉద్యోగులను అసంబద్దంగా బదిలీ చేసి ఇబ్బందులకు గురి చేసునతన్నారని,ఈ బదిలీలను నిలుపుదల చేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతిపాదనలో ఉన్న జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఏడు నెలల కాలంలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దల సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుండటంపై కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం, ఇల్లెందు ఏరియాల్లో నూతన బొగ్గుగనులు ఏర్పాటు చేసి ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడాలని కోరారు. పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయడంతో పాటు ప్రస్తుతం సింగరేణి క్వార్టర్లలో నివసించి పదవీ విరమణ పొందిన కార్మికులకు వారు నివసించే క్వార్టర్లను కూల్చివేసి విధానానికి స్వస్తి పలికి వారికే కేటాయించి సొంతింటి కల నెరవేర్చాలని కోరినట్లు తెలిపారు. అతి తక్కువ పెన్షన్ వచ్చే సింగరేణి మాజీ కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ మంజూరు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. మాజీ కార్మికులకు సంస్థ ద్వారా చెల్లించే పెన్షన్ పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకున్న విధంగా ప్రతిపాదించాలని భట్టిని కోరారు.

# గత పాలకుల నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఎస్‌సీబీ కాలనీకి వరద ముంపు

**- సమస్యకు శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే కూనంనేని కృషి**



*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త:* గత పాలకుల నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ప్రతీ ఏటా వర్షాకాలంలో కొత్తగూడెం పట్టణంలోకి రామవరం ఏరియా ఎస్‌సీబీ నగర్ కాలనీ నివాసులు ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆరోపించారు. బుధవారం ఎస్‌సీబీ నగర్ ప్రాంతాన్ని సందర్శించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో



ఏండ్లుగా ఎస్‌సీబీ నగర్ వరద ముంపునకు గురై ఇండ్లను ఖాళీ చేసి వేరే చోట తలదాచుకునే పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపించే విషయంలో గత పాలకులు విఫలం చెందారని, ఈ సమస్యపై సీపీఐ ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ కంటి తుడుపు చర్యలు మాత్రమే చేపట్టి గాలికి వదిలేశారని అన్నారు. ఈ సమస్యకు ఎమ్మెల్యే కూనంనేని శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక దృష్టి సారించారని, సమస్య పరిష్కారానికి నిధులు మంజూరి చేయించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం రామవరంలోని మాతాశిశు ఆస్పత్రి ప్రాంతాన్ని సందర్శించారు. ఆస్పత్రి వెళ్లే దారిలో కల్వర్టు పొంగి పొర్లి ఆస్పత్రికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారన్నారు.

## చెరుకుపల్లిలో వైద్య శిబిరం



*సత్తుపల్లి, ఆగసు 7,ప్రభాతవార్త:* వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కిష్టారం ఓసీ పరిధిలోని చెరుకుపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రదేశం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, ప్రారంభించారు. మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి సింగరేణి వైద్యురాలు డా. వై. శిరీష శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు . అనంతరం వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దీప్తి, గ్రామస్తులు గ్రామస్తులు మొగిలి నరేష్, ఆశీర్వాదం, జగదీష్, ఉష, వెల్ఫేర్ అధికారి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోతె పాఠశాలలోని ఉపాధ్యాయులకు వీడ్కోలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె పాఠశాలలో ఉపాధ్యాయుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. గత బదిలీలలో మోతె పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి బదిలీ, ప్రమోషన్‌లలో ఇతర పాఠశాలలకు వెళ్ళిన ఉపాధ్యాయులు టీ.రమేష్, వై.వీర్రాజులను మోతె పాఠశాల ప్రస్తుత ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అప్పాజీ, పాఠశాల పూర్వ ఎస్ఎంసీ చైర్మన్ సుభద్ర, ఏపీసీ చైర్మన్ ఉదయలక్ష్మి, ఎండీఎం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

*కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త*



కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో గత మూడు సంవత్సరాలుగా కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందిన ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన పోతురాజు వెంకట కృష్ణ (35) అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. ఆయన మృతిపట్ల కల్లూరు ఎస్సై షాకీర్‌తో పాటు పోలీస్ సిబ్బంది వెంకట కృష్ణ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బందితో ఎంతో కలిసి మెలిసి స్నేహభావంతో, సమన్వయంతో ఉంటూ చిన్న వయసులోనే అకాల మరణం చెందడం పట్ల కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతి వ్యక్తం చేశారు. వెంకట కృష్ణకు భార్య, బాబు, పాప ఉన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు - పంట పొలాల్లో నిలిచిన నీరు



*జూలూరుపాడు, ఆగస్టు 7 - ప్రభాతవార్త:* మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల రహదారులపై నీళ్లు నిలిచాయి. పలు వాగులు పొంగిపొర్లాయి. అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు పారిశుధ్య పనులను నిర్వహిసునతన్నారు. రహదారుల వెంట నిలిచిపోయిన నీళ్లను బయటికి పంపేందుకు కార్మికుల ద్వారా చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు అన్నారుపాడు మధ్య ఉన్న పెద్దవాగు, బేతాళపాడు పడమటి నర్సాపురం మధ్యలో ఉన్న వాగు ఉదయం ఉదృతంగా ప్రవహించాయి. సాయంత్రానికి తగ్గుముఖం పట్టాయి. కరివారిగూడెం పెద్దవాగు ఉదృతంగా ప్రవహించడంతో వరద తాకిడీకి పంట పొలాల్లో మునిగిపోయాయి. పలుచోట్ల పత్తి మొక్కలు నీటిలో కొట్టుకుపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగరా మండలంలో జరుగుతున్న పారిశుధ్య పనులను మండల అధికారులు, ఎంపీడీవో కరుణాకర్‌రెడినడ, ఎంపీవో తులసీరాంలు పర్యవేక్షించారు.

# న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన



*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:* సమాజంలో న్యాయం కోసం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై పోలీసుల దాడులకు పాల్పడటం అత్యంత దారుణమని బార్ అసోసియేసన్ అద్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జనగామ జిల్లాలో బార్ అసోసియేసన్ సభ్యుడు న్యాయవాది గద్దల అమృత్‌రావు, ఆయన సతీమణి కవిత దంపతులు తమ క్లైంట్‌ను కలవడానికి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా అక్కడ పోలీసులు వారిపై దాడి చేసి కొట్టడం సహించలేని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా నేడు కొత్తగూడెం న్యాయవాదులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. దాడికి పాల్పడ్డ పోలీసులపై చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యుడు రవికుమార్, సాధిక్‌పాషా, ప్రతిభ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కామేపల్లిలో కుండపోతగా వర్షం... పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు





*కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:* మండలంలో బుధవారం కూడా రోజంతా కుండపోతగా వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షం కురియటంతో మండల పరిధిలోని గ్రామాల్లో వాగులు, వంకలు, కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.చెరువులు సైతం నీటితో నిండి కళకళలాడుతున్నాయి. సాగునీటి వనరులకు సమీపంలో రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూముల్లో వరి, పత్తి పంట నీట మునిగింది.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది.పల్లెల్లో రహదారులు అధ్వాన్నంగా మారాయి. చిత్తడి చిత్తడిగా మారడంతో నడకే నాట్యంగా మారింది.దీంతో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు పడిన బాధలు అన్నీ.. ఇన్నీ.. కావు.వరుణ దేవుడు శాంతించి పంటలను కాపాడాలని రైతులు, వ్యవసాయ కూలీలు వేడుకుంటున్నారు. మత్స్య కార్మికులు చేపల వేటను కొనసాగిస్తున్నారు.

## నేడు కామేపల్లిలో రైతు రుణమాఫీ పంపిణీ

*కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:* కామేపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో గురువారం ఉదయం 10:30గంటలకు రైతు రుణమాఫీ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, కార్యదర్శి గాదె నాగయ్యలు తెలిపారు.ఈ పంపిణీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రసంగిస్తారని పేర్కొన్నారు.రైతులు, సొసైటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య....

*ముదిగొండ ఆగష్టు 07, ప్రభాతవార్త :*



ఆర్థిక ఇబ్బందులతో మందనపు నాగేశ్వరరావు అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన మందనపు నాగేశ్వరరావు(45) కొంతకాలంగా కుటుంబంతో కలిసి ఖమ్మంలో నివాసం ఉంటున్నారు. నాగేశ్వరరావు ముదిగొండ, నేలకొండపల్లి పరిసర ప్రాంతాలలో కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తు జీవనం సాగిస్తున్నారు. కాగా కొంతకాలంగా నాగేశ్వరరావు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మంగళవారం అర్ధరాత్రి ముదిగొండ మండల పరిధిలోని సువర్ణాపురం గ్రామ సమీపాన జాతీయ రహదారి పక్కన ఉన్న పత్తి తోటలోని మామిడి చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి మందనపు నిరంజన్ ఫిర్యాదు మేరకు స్థానిక యస్ఐ గజ్జెల నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## నేడు సత్తుపల్లికి మంత్రి పొంగులేటి రాక

*సత్తుపల్లి ఆగష్టు 07, ప్రభాతవార్త :* గోదావరి జలాలతో సత్తుపల్లి నయోజకవర్గ రైతాంగానికి సాగునీరు అందించాలని గత రెండేళ్ల క్రితం నుండి నిర్మిస్తున్న సీతారామప్రాజెక్టు పనుల తీరును పరిశీలించడానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం రానున్నారని ఎమ్మెల్యే డా. రాఘమయి దయాందద్ తెలిపారు. మండల పరిధిలోని యాతాల కుంట వద్ద సీతారామప్రాజెక్టు ద్వారా గోదావరి నుండి వచ్చే జాలాలను టన్నెల్ ద్వారా రప్పించడానికి నిర్మిస్తున్నటువంటి ఆ ప్రదేశాన్ని , టన్నెల్ పనులు మంత్రి పొంగులేటి పరిశీలించనున్నారు. సీతారామప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను పూసుగ్గూడెం , కమలాపురం ప్రాంతాల్లో నిర్మించిన పంప్ హౌస్‌ల ద్వారా ఈ నెల 17న సిఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా గోదావరి జలాలను విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. దీనిలో భాగంగా ఈ ప్రాజెక్టు పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వస్తున్నట్లు ఎమ్మెల్యే రాఘమయి తెలిపారు.




# గిరిజన యువతీ, యువకుల జీవనోపాధికి సహకరించాలి

**-ఐటీడీఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం (ప్రభాతవార్త): మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు నైపుణ్యాలతో శిక్షణ ఇచ్చి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి జీవనోపాధికి సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత కంపెనీ అధికారులకు సూచించారు. బుధవారం తన ఛాంబర్‌లో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ఐటిసి, కేటీపీఎస్, బీటీపీఎస్, జెన్కో, నవభారత్ కంపెనీల, మేనేజర్లతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజన గ్రామాలలో పై చదువులు చదువుకొని, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులైన యువతి, యువకులకు వారి



విద్యార్హతను బట్టి కంపెనీలలోని వివిధ కోర్సులలో ఉచిత వసతితో పాటు నైపుణ్య శిక్షణను అందించి అవకాశాలు కల్పించాలని అన్నారు. జీవనోపాధికి పనికి వచ్చే శిక్షణలు సోలార్, లార్జెస్ట్, వెబ్ దేవలపింగ్, డ్రైవింగ్, మహిళలకు కుట్లు అల్లిలు, ఎంబ్రాయిడరింగ్ శిక్షణలు అందించి వారి జీవనోపాధికి దోహదపడాలని అన్నారు. అలాగే ఐటీసీ, నవభారత్ కంపెనీ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు, జీపీఎస్ స్కూల్‌లకు, నోటు బుక్స్, అంగన్వాడీ సెంటర్లకు సబ్ సెంటర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమయ్యే మెటీరియల్‌ను అందించి సహకరించాలని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ గిరిజన యువత తప్పనిసరిగా వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి తప్పనిసరిగా సహకారం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఐటీసీ చీఫ్ మేనేజర్ చంగల్ రావు, నవభారత్ డిప్యూటీ మేనేజర్ శ్యాం కుమార్ కవాడియా, కేటీపీఎస్, బీటీపీఎస్ మేనేజర్లు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్రావు, రమేష్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.తెల్లం మాట్లాడుతూ .. పేద ప్రజలు ఆడబిడ్డకు పెండ్లి చేసి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా 42 చెక్కులను మండల ప్రజలకు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, మామిడి పుల్లారావు, పుల్లగిరి నాగేంద్ర, చెగొండి శ్రీనివాస్, రాయల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):



వన మహోత్సవం సందర్భంగా బుధవారం మెదర్‌బజార్ ఫారెస్టు రేంజ్ ఆఫీసులో నిర్వహించిన స్వేచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రజలందరూ బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ నాయకులు నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర, మామిడి పుల్లారెడ్డి, చెగొండి శ్రీనివాస్, ఒగ్గే రమణ, శిరీష, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఇన్‌కంట్యాక్స్ కమీషనర్ వీ.మెహ్తా

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త):

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఉమ్మడి రాష్ట్రాల ఇన్‌కంట్యాక్స్ ఛీఫ్ కమీషనర్ వీ.మెహ్తా బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాసరావులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతా యారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



## కల్వర్టులో పడి వ్యక్తి మృతి

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు నందు సాయిసాగర్ వైన్స్ వద్ద గల కల్వర్టులో సుమారు మధ్యాహ్నం 2 గంటల సమయంలో సున్నం సతీష్ (45) అనే వ్యక్తి పడి మృత్యువాత పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న సున్నం సతీష్ కల్వర్టు వద్ద బాటిళ్లను ఏరుకుంటుండడంతో ప్రమాదవశాత్తు కాలు జారి కల్వర్టులో పడ్డాడు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా డ్రైనేజీల మురుగు నీరంతా కల్వర్టు వద్దకు చేరడంతో వరద నీటి ప్రవాహం వలన మృతుడు సతీష్ కొట్టుకుపోయి కల్వర్టు మధ్యలో ఇరుక్కుపోయాడు. విషయం తెలుసుకున్న పట్టణ తహసిల్దార్ శ్రీనివాసరావు, సీఐ సంజీవరావు, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహం ఆచూకీ లభించకపోవడంతో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని సైతం పిలిపించి గాలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మూడు గంటలు శ్రమించి కల్వర్టు నుంచి మృతదేహాన్ని వెలికి తీశారు. దీంతో పట్టణ సీఐ సంజీవరావు మృతురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకు తరలించారు.

## యువకుడే .. ప్రజా సేవకుడై

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు పొంగిపొర్లుతుండటం - నివాసాలు నీటిమయం అవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ యువజన నేత ఎడమకంటి సుధాకర్‌రెడ్డి ఓ సేవకుడిగా మారారు. మంగళవారం ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో నీటి మునిగిన ఇళ్ళను పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలయ్యలతో సమస్యను పరిష్కరించేందుకు నిల్వ నీటిని కాలువల ద్వారా గండి కొట్టించేందుకు తోడ్పాటు అందించారు. అధికారులతో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అధికార యంత్రాంగం సమన్వయంతో సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున తమ వంతు కృషి చేస్తూ బాధితులకు ఎటువంటి సహాయక చర్యలైన అందించడానికి బాధ్యతగా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించడంతో హర్షం వ్యక్తం చేశారు.



# వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

**-ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి**

**-మొరంపల్లిబంజర్ గ్రామాన్ని సందర్శించిన జలశక్తి అభియాన్ సెంట్రల్ టీం సభ్యులు**

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త): వర్షపు నీటిని ఒడిసి పట్టేలా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని జలశక్తి అభియాన్ సెంట్రల్ టీం సభ్యులు ఆసిఫ్ ఇస్మాయిల్, డిప్యూటీ సెక్రటరి, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, స్టేట్ కో.ఆర్డినేటర్ శ్రీనివాస్ విఠల్లు అన్నారు. బుధవారం స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొరంపల్లి బంజర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంలో భాగంగా గ్రామపంచాయతీ నందు ఇందిరా క్రాంతి పథకం మహిళా సభ్యులతో ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల



వలన లాభాల గురించి చర్చించి, అందరి ఇండ్లలో తప్పకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం జలశక్తి నినాదాన్ని నిజం చేయాలని మహిళా సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహిళలతో బతుకమ్మ పాటలను పాడి ఆడారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెయిన్ వాటర్ హర్వేస్టింగ్ స్ట్రక్చర్ పరిశీలించారు. అనంతరం గ్రామంలో డ్రైన్ ఎండ్ ఇంకుడు గుంతలను పరిశీలించి ఇటువంటి ఏర్పాట్లు తాము గతంలో ఎక్కడా చూడలేదని , మొదటి సారి చూస్తున్నందుకు సంతోషంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటువంటి వాటి వాడకాన్ని అవసరం మేరకు నిర్మించుకుని, వృధా నీటిని ఒడిసి పట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ .. నీటిని పొదుపు చేసి భూగర్భ జల శాతం పెంచకపోతే భవిష్యత్తులో నీటి యుద్ధాలు వస్తాయని, ప్రతి ఇంటిలో వాడిన, వర్షపు నీటిని ఒడిసి పట్టేలా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నిర్మించిన రెయిన్ వాటన్ హర్వేస్టింగ్ స్ట్రక్చర్నీ పరిశీలించారు. నీటిని భవిష్యత్తు తరలాతకు అందించే బాధ్యత తాము తీసుకుంటామని విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, డీఆర్‌డీవో విద్యాచందన, అడిషనల్ డీఆర్డీవో నల్లబోతుల రవి, ఎంపీడీవో జములారెడ్డి, ఎంపీవో సునీల్‌కుమార్, ఎస్బీఎం కో.ఆర్డినేటర్ రేవతి, సీడీపీవో ప్రమీలా, రేవతి, ఏపీవో విజయలక్ష్మి, ఏపీఎం నాగార్జున, గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని, డీఈ మిషన్ భగీరథ బ్రహ్మదేవ్, పాఠశాల హెడ్‌మాస్టర్ ఆదినారాయణ, మహిళ సంఘ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదుల్లోకి వచ్చిన వర్షపునీరు - ఇబ్బందులు పడ్డ విద్యార్థులు



*చండ్రుగొండ, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

మండలంలోని తిప్పనపల్లిలోని ముస్లీం కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోకి బుధవారం రెండు అడుగుల మేరకు వర్షపునీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి తరగతి గదిలోకి నీరు చేరడంతో హెచ్ఎం శ్రీలత, ఎంఈవో సత్యనారాయణకు సమాచారం ఇచ్చారు. పంచాయతీ కార్యాలయంలో తరగతులు పెట్టాలని ఎంఈవో సమాధానం ఇచ్చారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో బయ్యారపు అశోక్ పంచాయతీరాజ్‌శాఖ డీఈ సైదులు రెడ్డిని తీసుకొని పాఠశాలను సందర్శించారు. తరగతి లోతట్టుగా ఉండటంతో వర్షపునీరు వస్తున్నాయని మరమ్మతు చేయించి వర్షపునీరు రాకుండా చర్యలు తీసుకుంటామని డీఈ సైదులురెడ్డి తెలిపారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలి



*చండ్రుగొండ, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాలని టీఎస్ఎన్‌పీడీసీఎల్ వరంగల్ వినియోగదారుల సేవా కేంద్రం చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణుగోపాలాచారి విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. చండ్రుగొండలోని రైతు వేదికలో బుధవారం టీఎస్ఎన్‌పీడీసీఎల్ వరంగల్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార సదస్సు జరిగింది. వినియోగదారులు కూడా విద్యుత్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలన్నారు. వినియోగదారుల సమస్యలు ఎక్కువగా ఉంటే విద్యుత్ సిబ్బంది అక్కడికే వెళ్లి సమస్యను పరిశీలించి వాటిని పరిష్కరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో పది జిల్లాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యల ప రిష్కార సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యను సకాలంలో పరిష్కరించకపోతే తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తమ దృష్టికి తీసుకొస్తే జాప్యానికి గల కారణాలు తెలుసుకొని వినియోగదారుని న్యాయం జరిగేలా చేస్తామన్నారు. చండ్రుగొండలో విద్యుత్ లైన్లు సవరించాలని, పేరు మార్పు చేయాలని, బిల్లుల సమస్యలపై విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ రాంబాబు, ఏడీఈ యాసిన్, ఏవో మురళి, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి విద్యుత్‌శాఖ ఏఈలు నర్సింహారావు, తరుణ్, సతీష్, కిషన్, ఆయా మండలాల విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి

*జూలూరుపాడు, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

రైతు రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేయాలని సహకార సంఘం అధ్యక్షుడు చీమలపాటి బిక్షం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు వినతి పత్రాన్ని అందించారు. బుధవారం వైరాలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి రుణమాఫీ పథకం సంఘంలోని రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. సంఘం ద్వారా మొత్తం 3964 మంది రైతులు రుణాన్ని పొందగా మొదటి విడత 773 మందికి రెండో విడత 458 మందికి మొత్తం 1231 మంది రైతులకు రుణమాఫీ అయిందని, పట్టాలేని రైతులు 862 మంది పట్టాలు ఉండి రుణమాఫీ కావాల్సి ఉన్నారు. 1871 మంది మొత్తం సంఘంలో 20073 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందని తెలిపారు. ఆయన వెంట డైరెక్టర్ చావలమడుగు రాంమూర్తి, ఎన్‌వీ రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణాన్ని చేపట్టండి



*చుంచుపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

మండలంలోని రాంనగర్‌లో అసంపూర్తిగా నిర్మించిన టీఎన్‌జీవోస్ భవనం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై సంఘం నాయకులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. రాంనగర్‌లో టీఎన్‌జీవో భవనం నిర్మిస్తున్న ప్రాంతాన్ని స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. భవనం నిర్మాణం కోసం పెద్ద ఎత్తున గుంటలు తీసి వదిలేయడంతో వరదనీరు గుంటల్లో చేరి ఆ ప్రాంత ప్రజలకు అసౌకర్యంగా మారిందని, పారిశుధ్యం లోపించిప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సమస్యను ఫోన్ ద్వారా సంబంధిత టీఎన్‌జీవోస్ నాయకులకు వివరించి సత్వరమే పనులు ప్రారంభించాలని, కనీసం బేస్ పనులు పూర్తి చేసి నీరు నిల్వకుండా చూడాలని సూచించారు. సమస్యను ఎమ్మెల్యేకు వివరించినట్లు చెప్పారు. ఆయన వెంట దుర్గారాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, యాంద్ర మహేష్‌లు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సమస్యపై అధికారులు స్పందించాలి



*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాలు మాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. రుణమాఫీ వర్తించక ఇబ్బందులు పడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల, బంగారుచెలక, మైలారం తదితర గ్రామాలకు చెందిన రైతులతో కలిసి బుధవారం పట్టణంలోని ఐవోబీ బ్యాంకును సందర్శించి అధికారులతో మాట్లాడారు. ఇతర బ్యాంకుల్లో లక్షలోపు రుణం తీసుకున్న రైతులకు రుణ మాఫీ జరిగిందని, సాంకేతిక కారణాలతో ఐవోబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న సుమారు 300 మందికి పైగా రైతులకు మాఫీ వర్తించకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రుణమాఫీ జరగకపోవడం వల్ల కొత్త రుణాలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయిందని, దీంతో సాగు భారం మోయలేక రైతులు సంకటస్థితిలో ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారని, రాష్ట్ర స్థాయి అధికారులకు సమస్యను ఎమ్మెల్యే వివరించి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన వెంట దీటి లక్ష్మీపతి, రైతులు లాలు, భిక్కు, భీమ్లా, హరి, నూనావత్ జగ్గు, మంగ్యాలు పాల్గొన్నారు.

## పీవీకే 5 గని సమస్యలపై జీఎంను కలిసిన రజాక్

*రుద్రంపూర్, ఆగస్టు 7 - ప్రభాతవార్త*



శ్రీరాంపూర్ ఏరియా నుంచి 50మంది జనరల్ మజ్దూర్లు, మణుగూరు ఏరియా నుంచి 15 మంది టెక్నీషియన్లు వస్తున్నందున పీవీకే 5లో సర్ఫేస్ అయిన జనరల్ మజ్దూర్లు, టెక్నీషియ న్లను జేవీఆర్‌ఓసీకి డిప్యూటేషన్‌పై పంపించేందుకు ఏరియా యాజ మాన్యం ఏర్పాట్లను చేస్తుంది. ఈ విషయమై ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఏరియా జీఎం శాలెంరాజును కలిసి పీవీకే 5 నుంచి జేవీఆర్‌ఓసీకి డిప్యుటేషన్‌పై పంపించే జనరల్ మజ్దూర్, టెక్నీషియన్లను సీనియార్టీ ప్రకారం పంపించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన జీఎం తప్పకుండా సీనియార్టీ ప్రకారమే పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో జనరల్ మజ్దూర్లు, టెక్నీషియన్లు ఆందోళన చేయవద్దన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ



*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా అశ్వారావుపేట సీఐ కరుణాకర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. చుంచుపల్లి సీఐగా పనిచేసే సమయంలో చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ వద్ద ఒక మహిళ హత్యగావించబడిన కేసులో నేరస్థలం వద్ద లభించిన కేవలం ఒక దిష్టిబొమ్మ ఆధారంగా కేసును చేదించి నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు గాను సీఐ కరుణాకర్ డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మర్డర్ కేసులో అన్ని కోణాల్లో విచారణ చేపట్టి నిందితులపై శిక్షపడే విధంగా కృషి చేసి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందిన సీఐ కరుణాకర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## నోట్‌పుస్తకాలు పంపిణీ



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

మండలంలోని ఎంపీపీఎస్ కొత్తూరు పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ సహకారంతో నోట్ పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. గుగులోత్ రూప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, క్లస్టర్ రీసోర్స్ పర్సన్ నాగరాజు, కొల్లి ఫౌండేషన్ సభ్యులు తారాచంద్, సురేష్, భిక్కులాల్ పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించండి

*కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త*

విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల బారినపడే పరిస్థితులు నెలకొనడంతో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేది లేదని అనారననరరు. అవసరమైతే పారిశుధ్య సిబ్బంది సంఖ్యను పెంచి పనులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని, విష్జ్వరాలు ప్రబలే ప్రాంతాలు, గ్రామాలు గుర్తించి తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా పరిస్థితిని అదుపులోకి తేవాలన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలతో పాటు వైద్య ఆరోగ్యశాఖాధికారులు, సిబ్బంది ప్రజాక్షేత్రంలో ఉండి సేవలు అందించాలన్నారు. వర్షాలు,. వదరల కారణంగా నిర్వాసితులుగా మారే పేదలకు యుద్ద ప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, అందుకోసం ముందస్తు ఏరానపట్లు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఉపేక్షించేది లేదన్నారు.



# భారీ వర్షాలకు మండలం అతలాకుతలం

**నిలిచిన రాకపోకలు, స్తంభించిన జనజీవనం**
**పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**
**చెరువులను తలపిస్తున్న వరి పొలాలు**

*ములకలపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:*
భారీ వర్షాలకు ములకలపల్లి మండలం అతలాకుతలం అయింది. మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్న క్రమంలో పలు గ్రామాల్లో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెరువులకు భారీగా వరద నీరు చేరుకోవడంతో అలుగులు పారుతున్నాయి. దీంతో ఆయకట్టు పొలాలు నీట మునిగాయి. దీంతో వరి పొలాలు వరద నీటితో నిండుకొని చెరువులను తలపిస్తున్నాయిఇ. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాల్లో భారీ



వర్షాలకు జల దిగ్బంధంలో ఉన్నారు. వాగులు పొంగి ప్రవహిస్తుండగా రాకపోకలు నిలిచిపోగా గిరిజన గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా పడిన వర్షానికి మండల వ్యాప్తంగా ఎటు చూసిన వరద నీరే దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల రోడ్లపై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. సాగాలు ఉన్న వరి పొలాలు దాదాపుగా నీట మునిగాయి. మండలంలోని ముత్యాలంపాడు, చౌటిగూడెం, కమ్మరిపాడు, అన్నారం, చింతలపాడు, వీకెరామవరం, కమలాపురం, తాళ్ళపాయి గ్రామాలలో గల లోవెవల్ చప్టాలపై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో గల గృహాలు నీట మునిగాయి. ఇండ్లలోకి వరద నీరు చేరుకోవడంతో పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని మూకమామిడి చిన్నతరహా ప్రాజెక్టుకు మరోపారు వరద నీరు పోటెత్తింది. ప్రాజెక్టు నిండు కుండను తలపిస్తున్న నేపథ్యంలో భారీగా అలుగుపోస్తుంది. వరి పొలాలు నీ మునగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

## కమ్యూనిస్టులు ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడో కోల్పోయారు



*పాల్వంచ, ఆగస్టు 7 - ప్రభాతవార్త*
కొత్తగూడెంలో సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ నిన్న బీజేపీ పార్టీ గురించి నరేంద్రమోడీ గురించి మాట్లాడిన తప్పుడు మాటలను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ విషయంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రావడంతో ఓర్చుకోలేని కమ్యూనిస్టు పార్టీలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. దేశంలో సీపీఐ పార్టీని ప్రజలు నమ్ముకునే వారిని పాతాళంలోకి తొక్కినారన్నారు. రెండు సీట్లనుంచి ప్రజల విశ్వాసంతో మూడు సార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ గురించి కమ్యూనిస్టులు మాట్లాడితే ప్రజలు నవ్వుతున్నారన్నారు. బీజేపీ పార్టీ అన్న మోడీ అన్నా కమ్యూనిస్టులకు ఎందుకు ఇంత భయమో అర్థం కావడం లేదని అన్నారు. రోజూ బీజేపీ గురించి, మోడీ గురించి మాట్లాడనిదే ఉండలేని పరిస్థితిలో సీపీఐ పార్టీ ఉందని అన్నారు. ఒకవైపు ప్రపంచ దేశాలు మోడీని విశ్వగురువుగా కొనియాడుతుంటే ఇక్కడ ఉన్న కమ్యూనిస్టు నాయకులు మాత్రం అవి కనబడవు వినబడవు అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో అంత్యంత వేగంగా దేశాన్ని అభివృద్ధి చేస్తున్న నరేంద్రమోడీని రోజు విమర్శించే పని పెట్టుకున్న కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఎప్పుడో పక్కన పెట్టారని అన్నారు. పేదల కోసం పని చేస్తున్నామని చెప్పుకుంటున్న కమ్యూనిస్టులు ఎప్పుడో ఎర్ర భూ స్వాములుగా మారారని, అందుకే ప్రజలు వారిని పెద్ద సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు. బీజేపీ పార్టీకి 240 సీట్లు వచ్చాయని, వ్యంగంగా మాట్లాడే సీపీఐ నారాయణ అసలు మీకు ఎన్ని పార్లమెంట్ సీట్లు వచ్చాయో ప్రజలకు చెప్పండన్నారు. కమ్యూనిస్టులు మైకుల ముందు మాటలకే తప్ప ప్రజల హృదయాల్లో లేరని అన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని సర్వం త్యాగం చేసి ప్రరజల కోసమే పనిచేస్తున్న మోడీని ఈ దేశ ప్రజలు మూడు సార్లు ముఖ్యమంత్రిగా మూడు సార్లు ప్రధానమంత్రిగా చేసి వారి హృదయాల్లో నిలుపుకున్నారని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు, సభ్యత్వాలు కలిగిన బీజేపీ పార్టీకి రోజురోజుకు కనుమరుగు అవుతున్న కమ్యూనిస్టు పార్టీలకు పొంతన లేదని అన్నారు.

# నిండిన చెరువులు - పొంగుతున్న వాగులు

*చంద్రుగొండ, ఆగస్టు 7 - ప్రభాతవార్త*
చంద్రుగొండ మండలంలో గత నెల రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని వివిధ చెరువులు నిండుకుండలా నిండి దర్శనమిస్తున్నాయి. రైతన్నలు జోరుగా వరినాట్లు వేస్తున్న క్రమంలో బుధవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పలు గ్రామాల్లో వరి పొలాలు నీట మునగడంతో





పాటు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో చెరువులు, వాగులు పొంగి పొర్లుచుండగా సంబంధిత అధికారులు ఎలాంటి ప్రాణనష్టాలు, ప్రమాదాలు జరగకుండా ముందసునత చర్యలుగా పొంగు ప్రవహిస్తున్న వాగు వద్ద రోడ్డుకు ఇరువైపులా ట్రాక్టర్లు ట్రక్కులను అడ్డుపెట్టి



ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టారు. చంద్రుగొండ రావికంపాడు, మరి ముఖ్యంగా గానుగపాడు గ్రామంలోని చెరువు నిండి అలుగు పారడంతో గత నాలుగు రోజుల క్రితం వేసిన వరి పొలాలు నీటా మునగడంతో పాటు వరద ప్రవాహానికి వరినాటు కొట్టుకుపోవడంతో పలువురు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేలల్లో ఖర్చు చేసి వరి నాట్లు వేస్తే బుధవారం కురిసిన వర్షానికి కొట్టుకుపోయి ఈ సంవత్సరం ఆదిలోనే



రైతన్నలకు తీవ్రనష్టం మిగిల్చిందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం

*పాల్వంచ టౌన్, ఆగస్టు 7 - ప్రభాతవార్త:*
పాల్వంచ మున్సిపాలిటీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ఏరియాల్లో నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాలను నీళ్లు పోయేలా చేయడం జరిగింది. దీని తర్వాత నిళ్లు నిల్వ ఉన్న ప్రదేశాల్లో సోక్ పిట్ ఏర్పాటు చేయడం జరిగింది. బస్టాండ్, కరకవాగు ఫిల్టర్ బెడ్ వద్ద సోక్ పిట్ ఏర్పాటు చేశారు. బీసీఎం రోడ్‌లో ఉన్న పాట్ హోల్స్ రిపేర్ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ థాకు నాయక్, డీఈ స్వరూపరాణి, టీపీవో సత్యనారాయణ, ఎస్సై లక్ష్మణ్‌రావు, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ పరీద్‌లు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## పోగొట్టుకున్న ఫోన్‌లను బాధితులకు అప్పగించిన పోలీస్‌లు

*ములకలపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:*



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను ములకలపల్లి పోలీస్‌లు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి పట్టుకొని బాధితులకు అందజేశారు. ఇటీవల కాలంలో స్థానిక స్టేషన్ పరిధిలో అనుకోకుండా ఫోన్‌లు మిస్‌చేసుకొని ఇక దొరకదు అనుకొని ఆశలు వదులుకొని చివరిగా పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా పోలీస్‌లు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి రెండు ఫోన్‌లను అతి తక్కువ కాలంలో పట్టుకున్నారు. వీటిని సంబంధిత బాధితులకు స్టేషన్‌లో అందజేశారు. ఈ విషయంపై ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఫోన్‌లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అనుకోకుండా ఫోన్‌లు మిస్ అయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదని బాధితుల కొరకు పోలీస్ వారు ఎప్పుడూ అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాను, దర్మారావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన సిపిఐ నాయకులు



*ములకలపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:*
అకాల వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను, పత్తి చేలను సిపిఐ మండల నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ మేరకు సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారీ వర్షాలతో చాలా పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు నష్టపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, బాదిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల నష్టపోయిన రైతులను సమీకరించి ఆందోళన చేపబడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇమ్మానియేల్, రంజిత్, వీరభద్ర రెడ్డి, కొర్రి వీరభద్రం, కట్టం నాగేష్, వాడె చిన్న, నాగేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

*రుద్రంపూర్, ఆగస్టు 7 - ప్రభాతవార్త*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీవోఏ క్లబ్‌లో బుధవారం సింగరేణి సేవా సమితి ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర వృత్తి విద్యా శిక్షనను, ఆర్థిక సంవత్సరం 2023-24లో పూర్తి చేసిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఏరియా జీఎం శాలెంరాజు, ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి శాలెంరాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం ఉండాలని అలాగే నిరుద్యోగతను తగ్గించేందుకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మొత్తం 375 మంది మహిళలకు గాను 206 మంది మహిళలు పరీక్ష రాశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో మురళి, భవానీ రవీందర్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## రూ.2.93లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మధిర,ఆగస్టు7(ప్రభాతవార్త)
డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన రూ.2.93లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం నాయకులు లబ్దిదారులకు పంపిణీచేసారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, చావావేణు, బాలరాజు, నిడమానూరువంశీ, జహంగీర్, బొమ్మకంటిహరిబాబు, కర్నాటిరామారావు తదితరుల చేతుల మీదుగా ఈపంపిణీ జరిగింది.

## మర్రిగూడెం పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో వరద నీరు తొలగింపు... వార్తా ప్రభావం.....





కామేపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం మర్రిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో వర్షం వరద నీరు ప్రవహించడంతో వరద నీటిని తొలగించారు. వార్త తెలుగు జాతీయ దినపత్రికలో మర్రిగూడెం పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో వరద నీరు ప్రవాహం, చిన్న చెరువులను తలపిస్తున్న వైనం.....అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అనే శీర్షిక బుధవారం ప్రచురితం కావడంతో ఎంపీడీవో జి.రవీందర్, సీడీపీవో నారపరాజు దయామణిలు స్పందించారు. సమస్య పరిష్కారానికై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే కెప్టెన్ బంజర పంచాయితీ కార్యదర్శి మల్లాది భాస్కరరావు, పంచాయితీ సిబ్బంది కుంజ అంజయ్య, ఎల్.రమేష్‌లతో పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నీటి ప్రవాహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా ఆ నీటిని ప్రత్యేక కాల్వ ఏర్పాటు చేసి బయటికి పంపించారు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, తల్లులు, గర్భిణీల అవస్థలు తొలగిపోయాయి. గురువారం క్లోరినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకునేందుకు పూనుకున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించి అవస్థలను తొలగించినందుకు గ్రామస్తులు వార్త తెలుగు జాతీయ దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పొంగి ప్రవహిస్తున్న పొన్నెకల్లు ,బుగ్గవాగు

కామేపల్లి, ఆగస్టు 7 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు బుధవారం రోజంతా కురిసిన



వర్షానికి పొంగి పొర్లుతుంది. ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద నీరు సైతం ప్రధాన రహదారిపైకి భారీగా వచ్చి చేరాయి. దీంతో కొత్తలింగాల, డోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మళ్ళింపు మార్గంలో ప్రయాణాలు సాగుతున్నాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గవాగును తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, మండల పరిషత్ సూపరిండెంట్ టీ.నరేందర్, పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది అంజయ్యలు సందర్శించి, రాకపోకలను నిలిపివేశారు. ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రమాద భరితంగా పరిస్థితి ఉండటంతో ఆ రహదారిలో ప్రయాణీకులు ప్రయాణించకుండా పోలీస్ సిబ్బంది మకాం వేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇండ్లలోనే క్షేమంగా ఉండాలని కోరారు. తప్పని పరిస్థితి అయితేనే బయటికి రావాలని, సాధ్యమైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని వారు కోరారు.

## ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు అందించాలి...



చింతకాని, ఆగస్టు 7, ప్రభాతవార్త :
తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరమని అడిషనల్ సీడీపీవో శివమ్మ బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలలో ఆమె హాజరైయ్యారు. ఈ సందర్భంగా శివమ్మ మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన బిడ్డ గంట లోపల తల్లిపాలు పట్టిస్తే 6రకాలకు సంబంధించిన వ్యాధులు సంక్రమించవని ఆమె తెలిపారు. అనంతరం 6నెలల వరకు తల్లిపాలు తాపించటం వలన పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 6నెలల లోపు తేనె గాని గేదె పాలు గాని తాపించవోద్దని, తద్వారా పుట్టిన బిడ్డలు బలహీనులుగా మారి అనేక రకాల వ్యాధులకు గురౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యవతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాధవి దేవి, పంచాయితీ కార్యదర్శి మురళి, అంగన్వాడీ టీచర్ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## రేమిడిచర్లలో గంజాయిపట్టివేత -ముగ్గురునిందితుల అరెస్ట్



మధిర,ఆగస్టు7(ప్రభాతవార్త)
మధిర సర్కిల్ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల గ్రామ సమీపంలో ద్విచక్రవాహనంపై వస్తున్నముగ్గురు యువకులనుండి మంగళవారం 780గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మధిర సిఐ డి.మధు తెలిపారు. బుధవారం మధిరలోని తనకార్యాలయంలో ఎర్రుపాలెం ఎస్ఐ జి.వెంకటేష్ తో కలిసి విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం సీలేరు ఏజెన్సీ ప్రాంతం నుండి మధు అనే వ్యక్తి ద్వారా గంజాయిని కొనుగోలు చేసి మధిర ప్రాంతంలో విక్రయించేందుకు గాను మధిర పట్టణానికి చెందిన తమ్మిశెట్టి ఏసుబాబు(18), రామిశెట్టి ఉపేందర్(23), భూక్యఅనూష్ నాయక్(19) ద్విచక్రవాహనం పై ఆంధ్రరాష్ట్ర సరిహద్దు జి.కొండూరు మీదుగా మధిరకు బియ్యంబస్తాలో పెట్టుకుని వస్తున్న క్రమంలో విశ్వసనీయసమాచారం మేరకు ఎర్రుపాలెం ఎస్ఐ వెంకటేష్ తనిఖీలు నిర్వహించి గంజాయిని, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని సిఐ తెలిపారు. నిందితులపై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదచేసి కోర్టులో హాజరుపర్చినట్లు సిఐ తెలిపారు. గంజాయి నిర్మూలన చర్యల్లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ,సిబ్బందిని ఆయన అభినందించారు.

## ద్విచక్రవాహనం అప్పగింత

మధిర,ఆగస్టు7(ప్రభాతవార్త)



రెండురోజుల క్రితం మధిర ఆర్టీసి డిపో వద్ద నిలిపి ఉంచిన ద్విచక్రవాహనం చోరికి గురికాగా, దానిని వెతికి సదరు యజమానికి బుధవారం టౌన్‌పోలీసులు అప్పగించారు. డిపోలో పనిచేస్తున్న పుల్లారావు అనే కండక్టర్‌కు చెందిన ఈవాహనం నిదానపురం గ్రామ సమీపంలోని అరటితోటలో ఉంచినట్లు గుర్తించడం జరిగిందని ఎస్ఐ సంధ్య తెలిపారు. పోయిన తనవాహనాన్ని తిరిగి అప్పగించడం పట్ల కండక్టర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కాంగ్రెస్‌తోనే యువతకి రాజకీయ భవిష్యత్తు...



ఎర్రుపాలెం, ఆగస్టు 7, ప్రభాతవార్త :
యువతకు రాజకీయ భవిష్యత్తు కల్పించే ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ అని యువతీ యువకులు మంచి రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి దేశానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబూరావు బుధవారం పిలుపునిచ్చారు. ఈ నెల 10వ తేదీ నుండి సెప్టెంబర్ 5వరకు జరిగే కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికలలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వేజెండ్ల సాయికుమార్ పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆయన విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు..... మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ యువకులకు రాజకీయంగా ప్రోత్సహిస్తుందని బాబురావు స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకంగా జరగబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేయుచున్న వేజండ్ల సాయిని అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని అభిమానించే యువత ఓటింగ్‌లో పాల్గొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా మంత్రుల ఆశీస్సులతో పోటీ చేస్తున్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్‌ని అధ్యక్షుడిగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుల బొబ్బిళ్ళపాటి రమేష్, బలవంతపు ప్రవీణ్, బొబ్బిళ్ళపాటి ప్రేమ్‌కుమార్, బొబ్బిళ్ళపాటి సుధీర్, కొత్తపల్లి అజిత్, రాజా, పిచ్చయ్య, సురేష్, సోను తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





మధిరరూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:
మండలంలోని ఇద్దరు బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఖమ్మంపాడు గ్రామానికి చెందిన బాధితుడు బొంత ముత్తయ్యకు ఆగ్రామ మాజీ సర్పంచ్ మువ్వా వెంకయ్యబాబు చేతులమీదుగా రూ.28వేల చెక్కును అందజేశారు. అలాగే రొంపిమళ్ల గ్రామానికి చెందిన బాజీనేని కళావతికి సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్, దారా బాలరాజు, కర్నాటి రామారావు, గొల్లమండల శ్రీనివాసరావు, జింకల కోటేశ్వరరావు, నిడమానూరి వంశీకృష్ణ, అంగడాల భాస్కర్‌రావు పాల్గొన్నారు.


## నాసిరకంగా నిర్మించిన రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి

మధిరరూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:
మండల పరిధిలోని దెందుకూరు గ్రామం వద్ద ఇటీవల నిర్మాణం పూర్తయిన రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి పనులు నాసిరకంగా చేపట్టారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి సైడ్‌వాల్ గోడల నుంచి నీరు బ్రిడ్జి గ్రౌండ్‌లోకి రావడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అండర్‌బ్రిడ్జి పనులను కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించాడని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు స్పందించి రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# 'పవర్'తో బీ కేర్‌ఫుల్..

**- విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి**

**- అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు**



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 – ప్రభాతవార్త:** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా వినియోగదారులు బీ కేర్‌ఫుల్‌గా ఉండాలని అధికారులు సూచనలు చేశారు. విదునయత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సి న చర్యలపై నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. కొత్తగూడెం ఎస్ఈ బీకం సింగ్ ఈ మేరకు వినియోగదారులకు పలు సూచనలు చేశారు. బట్టలు ఆరవేసే జిఐ దండెం వైర్లపై నుంచి విద్యుత్ వైర్లు వెళ్లడం వల్ల విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల దండెములకు విద్యుత్ సరఫరా అయి షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని కోరారు. అదే విధంగా ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. తరచుగార విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని, ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల విద్యుత్ వినియోగదారుల గృహాల్లోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వల్ల, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.

– విద్యుత్ ప్రమాదాల నివారణకు అనుసరించాల్సి న సూచనలు...

1. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంట్ మోటార్లు, ఫుట్‌వాల్వులు, సర్వీస్ వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున కరెంట్ మోటార్లను కానీ, పైపులను కానీ, ఫుట్ వాల్వులను కానీ ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జిఐ పైపులు, ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు.

2. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, చాలా బాధాకరమని, అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌తో పనులు చేయించుకోవాలి.

3. చాలా యజమానరులు పశువులను మేతకు తీసుకెళ్లినప్పుడు కరెంట్ ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్లు జాగ్రత్త వహించాలి. వర్షాకాలంలో తడిగా స్తంభాలు ఉండటం చేత ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కనుక జాగ్రత్త వహించాలి.

4. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ చేయండి. నాణ్యమైన ప్లగ్గులు, సెల్‌ఫోన్ చార్జర్లను ఉపయోగించండి.

5. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, రిపేరు చేయడం, ఎబి స్విచ్‌లు ఆపరేట్ చేయడం, కాలిన తీగెలను సరిచేయడం ప్రమాదకరం.

6. వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడుట నిషేదం. శిక్షార్హులు, మోటారు, పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే స్వయంగా సరిచేద్దామని ప్రయత్నిస్తే ప్రాణనష్టం, హాని జరగవచ్చు. మోటారు రిపేరు తెలిసిన వారిచేతనే రిపేర్లు చేయించండి.

7. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.

8. కరెంట్ లైన్ల కింద పందిరులు వేసి ప్రమాదాలకు గురవుతున్నారు. పందిరులు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

9. చేపలు వేటకు విద్యుత్ తీగెలను అమర్చి చేపలను పట్టడం వల్ల షాక్ గురై చనిపోతున్నారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం. ఎవరు ఇలా చేయకండి. చేపలు పట్టడానికి విద్యుత్ తీగెలు వాడురాదు. చట్ట విరుద్ధం.

10. బోరు వేయుచున్నప్పుడు, బోర్లు పైపులను తీసినప్పుడు పైన విద్యుత్ వైర్లు తాకి కొందరు చనిపోతున్నారు. దయచేసి బోర్లు వేయునప్పుడు పైన విదునయత్ వైర్లు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకొని జాగ్రత్తగా బోర్లు వేయాలని కోరుతున్నారు.

11. జెండా ఎగురవేయునప్పుడు ఆ జెండా పైపులు రోడ్డుపై వైర్లకు తాకకుండా జాగ్రత్త వహించాలి.

12. వరికోతల సమయంలో హార్వెస్టర్ల పైకి వెళ్లినప్పుడు విద్యుత్ తీగెలకు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి. జాగ్రత్త వహించండి.

13. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ వైర్లు నేలపై నుంచి తీసుకెళ్తున్నారు. బాటసారులు ఆ వైర్లు చూడకుండా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. నేలపై నుంచి విద్యుత్ వైర్లు వేయకూడదు.

14. సెల్ఫోన్ ఛార్జింగ్ తడి చేతులతో తాకి మాట్లాడటం వల్ల షాక్‌కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడాలి.

15. కొన్నిచోట్ల జంతువుల నుంచి పంట రక్షణ కోసం విద్యుత్ పెన్సింగ్ వేస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. పంట చుట్టూ విద్యుత్ పెన్సింగ్ ఉన్న చోట జాగ్రత్త చాలా అవసరం. అటువైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. పొలాలకు విద్యుత్ కంచెలు వేయరాదు.

16. ఎవరైనా పొరపాటున కరెంట్ షాక్‌కు గురైతే దగ్గరలోని వ్యక్తులు షాక్‌కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులను వాడటమే సరైన పరిష్కారం.

## పోలీసులమని చెప్పి బెదిరించిన నలుగురు వ్యక్తుల అరెస్టు

**- వివరాలు వెల్లడించిన టూటౌన్ సీఐ రమేష్‌కుమార్**



**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 7 – ప్రభాతవార్త:** పోలీసులమని చెప్పి బెదిరించి విద్యార్థులను డబ్బులు అడిగి దాడి చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ వెల్లడించారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన సాయంత్రం సమయంలో కొత్తగూడెంకు చెందిన ఆకాష్, తరుణ్, జశ్వంత్ రాజులు ముగ్గురు రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ జంక్షన్ వద్ద మెయిన్‌రోడ్ దగ్గర రీల్స్ తీస్తుంటే వారిని బెదిరించి తాము పోలీసులను చెప్పి మీరు ఇక్కడ ఎందుకు ఫోటోలు దిగుతున్నారు, మీరు గంజాయి బ్యాచ్ అని అంటూ వారి ఫోటోలు తీసి పోలీసులములని బెదిరించి వారిని డబ్బులు గురించి భయపెట్టారు. బెదిరిస్తూ వారిని తీసిన ఫోటోలను డిలీట్ చేయడానికి డబ్బులు ఇస్తేనే డిలీట్ చేస్తామని అనడంతో వీరు ముగునగరు వారి ఐడీ కార్డు చూపించండి అని అడగటంతో ఈ నలుగురు కారులో వచ్చిన వారు ఐడీ కార్డు అడుగుతారా అంటూ వారిని కొట్టడం జరిగింది. నింధితులు దాడి చేస్తుండగానే ఈ ముగ్గురు విద్యార్థులు అకనకడి నుంచి పారిపోయారు. ఈ విషయంపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మంగళవారం నింధితులైన పెనగడపకు చెందిన యాకూబ్ గౌరీ, ఎగ్గడి అశోక్, వడ్డే మనోజ్, పులివర్ల శరత్‌చంద్రలను అదుపులోకి తీసుకొని విచారించారు. కారును, ఫోటోలు తీసిన సెల్ఫోన్‌ను స్వాధీనపర్చుకున్నారు. ఎవరైనా సరే నిర్మానుష్య ప్రదేశాల్లో, రోడ్లపైనే రీల్స్, ఫోటోషూట్ చేయకూడదని, దానివల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అన్నారు.

## సత్తుపల్లి ఓసీలో చేరిన వర్షపు నీరు

**38 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి**

**1 లక్షా 70 వేల క్యూబిక్ మీటర్ల మట్టికి అంతరాయం**

**సత్తుపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:** సత్తుపల్లిలో తుఫాను ప్రభావంగా బుధవారం తెల్లవారు జామునుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి జేవీఆర్, కిష్టారం ఓసీల్లో వర్షపు నీరు చేరడంతో బొగ్గు వెలికి తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ వర్షపు నీరు ఓసీల్లో చేరడంతో బొగ్గు వెలికి తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిష్టారం ఓసీలో 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 50 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెనత మట్టికి తీవ్ర అంతరాయం కలిగింది. పై రెండు ఓసీల్లో వర్షపునీరు చేరడంతో 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 1, లక్షా 20 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మట్టి వెలికి తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిష్టారం ఓసీలో 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి, 50 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మట్టికి తీవ్ర అంతరాయం కలిగింది . పై రెండు ఓసీల్లో విపరీతంగా వర్షపు నీటిని పైపుల ద్వారా ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, ఎంవి నర్సింహారావులు బయటకు పంపే ప్రయత్నం చేస్తున్నారు.

## వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**సత్తుపల్లిలో 53 మి.మీటర్ల వర్షపాతం**

**సిద్దారం, రాజీవ్‌నగర్‌ల మధ్య రోడ్డుపై నిలిచిన నీరు**

**యాతాలకుంట, చెరుకుపల్లి మధ్య పొంగిపొర్లుతున్న వాగులు**

**సత్తుపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:**





బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావములంగా బుధవారం తెల్లవారుజామునుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం ప్రభావంగా మండలంలోని చుట్టుపక్కల వాగులు, వంకలు నిండి వరి పొలాలు సైతం నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. ఉద యం నుండి సాయంత్రం వరకు కురిసిన వర్షం 53. మి. మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షం ప్రభావంగా మున్సిపాలిటీ పరిధిలోని సత్తుపల్లి నుండి సిద్దారం వైపుగా వెళ్లే రోడ్డు రాజీవ్‌నగర్ సమీపంలో రోడ్డు పైకి వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలోని కిష్టారం నుండి చె రువుపల్లి వైపు వెళ్లే సత్తెమ్మ గుడి వద్ద వాగు వర్షపునీరుచేరి పొంగిపొర్లి రోడ్డుపైకి వరద నీరు రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అదే విధంగా చెరుకుపల్లి నుండి యాతాలకుంట వైపువెళ్లే జిన్నెలవాగు కూడా పొంగి ఉధృతంగా ప్రవహించడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న ఈ వర్షం ప్రభావం వల్ల పై నుండి వచ్చే వరద తాకిడి వాగులు పొంగి రహదారులపైకి నీరు చేరడంతో కిష్టారం నుండి యాతాలకుంట వైపు వెళ్లే రహదారిలో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ వర్షం ప్రభావం మూలంగా నెల రోజుల క్రితం నాటిన వరి పొలాలు సైతం వర్షపునీటితో వరి మళ్లు నిండి జలకలతో చెరువులను తలపిస్తున్నాయి. మండలంలో పెద్ద చెరువుగా ఉన్న బేతుపల్లి చెరువు నీటి సామర్థ్యంతో నిండి ఉంది.

# నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి



## గురుకుల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సూచన

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలను వారి పిల్లలుగా భావించి, వృత్తిపట్ల నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, నగరంలోని అల్లిపురంరోడ్, చావా రామయ్యనగర్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్లు, డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్లు, బియ్యం, పప్పు, వంట సరుకులు, కూరగాయల స్టోర్‌లను ఆయన పరిశీలించారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం,స్నాక్స్, కోడిగుడ్డు పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ పండ్లు ఇస్తున్నది లేనిది అడిగారు. వర్షాకాలం సీజనల్ వ్యాదులు ఉంటాయి కనుక విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడ చెత్త చెదారం, పిచ్చి మొక్కలు గాలి లేకుండా చూడాలని, లోపల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. తరగతి గదిలో గాలి, వెలుతురు బాగా ఉండాలని, గదుల్లో అవసరాన్ని బట్టి అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రిపూట విద్యార్థినులు బయటకు రాకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి, సాయంత్రం సమయంలో సబ్జెక్టుల వారీగా వెనుకబడిన పిల్లలకు ప్రత్యేకంగా బోధించి, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బడిపంతులుగా మారి విద్యార్థుల వద్దకు వెళ్లి స్వయంగా విద్యాబోధన చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాల పట్ల ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు. పాఠశాలలో గ్రంథాలయం, తరగతి గదులలోని విద్యార్థినులను పలకరిస్తూ, వారి పాఠాలు, సిలబస్ గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు వారి పుస్తకాలలో నుండి పలు ప్రశ్నలను వేస్తూ వాటిని చదవడం, వ్రాయడంలో మెళకువలు చెపుతూ విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. పాఠశాలకు వెళ్లే అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, గురుకుల ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- కేటుగాళ్ళ వలలో పడి మోసపోవద్దు**

**- అవగాహన సదస్సులో ఎసిపి ఫణిందర్**

**క్రైమ్ ఖమ్మం, ఆగష్టు 07, ప్రభాతవార్త :**

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కేటుగాళ్ళ వలలో పడి మోసపోవద్దని, సైబర్ క్రైమ్ ఎసిపి ఫణీందర్ సూచించారు. బుధవారం నగరంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజ్‌లో నిర్వహించిన సైబర్ మోసాలపై అవగాహన సదస్సులో ఎసిపి మాట్లాడారు. ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసపోయినట్లు పలువురు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని సైబర్ క్రైమ్ మోసాలు గురించి వివరించారు. ముఖ్యంగా అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్‌లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కి కాల్ చేయడం లేదా సైబర్‌క్రైమ్ వెబ్‌సైట్లో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతారని, ఈవిధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారని అన్నారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతాన్నారని తెలిపారు. మొదట డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, భారీగా పెట్టుబడి పెట్టిస్తారని, తీరా చివరికి మోసం చేస్తారని అన్నారు. కాబట్టి ఇలాంటి పార్ట్‌టైమ్ జాబ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ట్రేడింగ్ ద్వారా ఆర్థిక లాభాలు పొందవచ్చుని వెబ్‌సైట్, అప్లికేషన్స్ ద్వారా సైబర్ నేరగాళ్ల బాధితులకు మెసేజ్ చేస్తారు. ముందుగా నిందితులు బాధితుడి ఖాతాలో సొమ్ము జమచేసి పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. తద్వారా లాభాలు వచ్చేలా చేస్తారు. ఇది నమ్మిన బాధితులు సొంత డబ్బులను భారీగా పెట్టుబడి పెట్టి వాటి లాభాలు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే లాభం ఎంత వచ్చిందో అంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలని నేరగాళ్ల సూచిస్తూ మోసం చేస్తున్నారని, ఇలాంటి లింకులు, మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితులలో అపరిచిత ఫోన్ కాల్స్‌కు మన సమాచారం పిన్ నెంబర్లు, ఓటీపీలు చెప్పరాదని, సోషల్ మీడియా వాడే వారు స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకోవాలి ప్రొఫైల్ లాక్, తదితర విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

## మండలంలో జలశక్తి అభియమాన్ సెంట్రల్ టీమ్ మెంబర్లు



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 7 – ప్రభాతవార్త**

జలశక్తి అభియాన్ సెంట్రల్ టీమ్ మెంబర్లు అయినా డిప్యూటీ సెక్రటరీ ఆసిఫ్ ఇస్మాయిల్, గ్రౌండ్ వాటర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్ విటల్‌లు మండలంలోని రేగళ్ల, బావోజీతండా, గట్టుమల్ల, మైలారం, బంగారుచెలక, బొజ్జలగూడెం పంచాయతీల్లోని ఉపాధి హామీ ద్వారా మంజూరై నీటి సంరక్షణను కాపాడే లేదా అభివృద్ధి చేసే పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా రేగళ్ల, బావోజీతండా పంచాయతీల పరిధిలో ఉన్న అటవీ భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా హరితవనాలు అభివృద్ధిలో భాగంగా 12 ఎకరాల అటవీ భూమిలో 6 వేల అటవీ, పండ్ల మొక్కలను నాటించడం జరిగింది. ఈ పనిని, మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాము తిరిగి నవంబర్ నెలలో వచ్చినప్పుడు ఈ మొక్కలనే పరిశీలిస్తామన్నారు. పర్యటనలో భాగంగా గట్టుమల్ల పంచాయతీలో షెడ్యూల్ ట్రైబ్ కులానికి చెందిన వాసం సుభద్ర పొలంలో ఉపాధి హామీ ద్వారా మంజూరై నిర్మాణం పూర్తిఅయిన ఫామ్ పాండ్ పనులను పరిశీలించారు. ఇకనకడ నిర్మాణం జరిగిన ఫారం పాండ్ వల్ల ఉపయోగాలను లబ్దిదారులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బురదలో కూడా నడుచుకుంటూ వెళ్లి పని ప్రదేశంలోని పరిశీలించడం జరిగింది. దీనివల్ల నీటి సంరక్షణతో భాగంగా పేద, షెడ్యూల్ ట్రైబ్ లబ్దిదారులకి వ్యవసాయ అభివృద్ధి చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతు తెలిపారు. బంగారుచెలక రైతు పట్టాబి తన భూమిలో నిర్మించిన ఊటకుంట నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఇదిడీఆర్‌డీవో కార్యాలయం నుంచి వాటర్ షెడ్ పథకం ద్వారా ఈ పనిని మంజూరు ఇచ్చి 2022లో పూర్తి చేయడం జరిగిందని, ఈ పనుల వల్ల సుమారు 150 అడుగుల లోతులో ఉన్న నీటిని నీటి సంరక్షణలో భాగంగా చేసిన పని ద్వారా ప్రస్తుతం, గత సంవత్సరం కూడా దగ్గరలో ఉన్న బోర్‌వెల్ నుంచి నీరు ఎటువంటి మోటారు లేకపోయినా పైకి నీరు ఉబికి రావడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ విద్యాచందన, అదనపు డీఆర్‌డీవో రవి, ఎంపీడీవో, ఎంపీవో, వాటర్‌షెడ్ పీవో వీరన్న తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో హార్వెస్ట్‌కు బంగారు పతకం

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**

జిఆర్ఆర్ కరాటే ఆకాడమీ వారు కరీంనగర్‌లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో తమ విద్యార్థిని పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తారీఖున కరీంనగర్‌లో గురు నారాయణరెడ్డి మెమోరియల్ కప్ కరాటే పోటీలు నిర్వహించగా అండర్ 14 బాలికల విభాగంలో తమ విద్యార్థిని ఎస్.మోనిషశ్రీ కటా విభాగంలో బంగారు పతకం సాధించడమే కాకుండా కుమితే విభాగంలో కాంస్య పతకాన్ని సాధించడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయిలో అనేక మందితో పోటీపడి, పతకాలను సాధించడం జరిగిందన్నారు. బుధవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థినిని అభినందించి,భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## కన్నేటి వెంకన్న మృతికి వడ్డెబోయిన సంతాపం

**కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలేరు నియోజకవర్గం బి బ్లాక్ మాజీ అధ్యక్షులు మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న(60) మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సంతాపం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ సీనియర్ నాయకుడిగా ఆయన కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరవలేని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు ఎం.నాగభూషణం, డివిజన్ కోశాధికారి రాకొండే కృష్ణ, ప్రచార కార్యదర్శి అనిశెట్టి గిరి, ఖమ్మం నగర బిసి సెల్ నాయకులు బండారుశ్రీను, ఎలగందుల శ్రీను, ఏరువ కృష్ణమూర్తి, మైనార్టీ సెల్ నాయకులు ఎస్.కె.ఖాజా, మహమ్మద్ జానీ, గార్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్స్‌ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



నగరంలో వైఎస్సార్‌నగర్‌లోని డబల్‌బెడ్‌రూమ్‌లోకి వ్చ్చినటువంటి మురుగునీరు, వర్షపు నీరు ఎక్కడికి పోతున్నాయని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం పరిశీలించడం జరిగింది. మురుగునీరు, వర్షపు నీరు పోవడానికి అనువుగా ఉన్న స్థల ప్రదేశాన్ని మున్సిపల్ గుర్తించడం కోసం కమీషనర్ వైఎస్సార్ డబల్‌బెడ్‌రూమ్‌ని సందర్శించడం జరిగింది.




## బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

-మణుగూరు ఏరియాలో 70 ఎంఎం వర్షపాతం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓసీ క్వారీలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో బుధవారం కోల్ ప్రొడక్షన్‌కు, ఓబీ వెలికితీతకు పూర్తిగా బ్రేక్‌పడింది. అంతర్గత రోడ్లన్నీ బురదమయం కావడంతో యంత్రాలన్ని ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో బొగ్గు ఉత్పత్తితోపాటు, ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఏరియా అధికారులు ఓసీ క్వారీలోకి చేరిన నీటిని మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు. మణుగూరు ఏరియా నుంచి నిల్వ ఉన్న బొగ్గును సరఫరా చేస్తున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు. ఏరియాలో సుమారు 70ఎంఎం వర్షపాతం నమోదైందని, వర్షం వల్ల కోల్ ప్రొడక్షన్ జరగకపోవడంతో నిల్వ ఉన్న 15వేల టన్నుల బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేసినట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## గుడిపుడి కోటేశ్వరరావుకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం కార్యవర్గసభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మణుగూరు మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గుడిపుడి కోటేశ్వరరావు పదవీకాలం ముగిసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. పినపాక ఎమ్మెల్యే పాయం చేతులమీదుగా కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, తిరుమలేష్, పూనెం చంద్రశేఖర్, బల్లెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూలులో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ నాయకుల ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ఎం స్వరూపారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, నాగేశ్వరరావు, భరత్, రఘు, శ్రీనివాస్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో భారీ వర్షం

-మండలంలో పొంగిన వాగులు, వంకలు

-మత్తడి దూకిన చెరువులు, కుంటలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7 :

మణుగూరు మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. మండలంలో బుధవారం అంతా వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అన్ని చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. మండలంలోని రేగులగండి, పేరంటాలచెరువు మత్తడి పోస్తున్నాయి. మండలంలోని గొర్రెపేటె వాగు, కొడిపుంజుల వాగులతోపాటు మణుగూరు పట్టణంలోని కట్టువాగు, మెట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.



మండలంలో పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మండలంతోపాటు మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మణుగూరు, భద్రాచలం, మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వ అధికారులు సూచించారు. మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరవులు, కుంటలు నిండి జలకళ సంతరించుకున్నాయి.

## కేరళ వరదబాధితులకు విరాళాల సేకరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7:



మణుగూరు మండల సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం కేరళ వరదబాధితుల కోసం విరాళాల సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొడిశాల రాములు మాట్లాడుతూ.. కేరళలో తుఫాను కారణంగా వాయనాడ్‌లో వరదలు వచ్చి కొండచరియలు విరిగిపడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, మరికొంతమంది అనాధలుగా, నిరాశ్రయులుగా మారారని అన్నారు. వరదబాధితులను ఆదుకునేందుకు వారికి అండగా ఉండేందుకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్రపల్లి సాంబశివరావు, పల్లపు నాగేశ్వరరావు, ఉత్తమ్, నర్సయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కస్తూర్బా జిల్లా అధికారి అన్నామణి


మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కస్తూర్బాగాంధీ పాఠశాలల జిల్లా అధికారి అన్నామణి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 7:



మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలీభవన్ నందు పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగ బిల్డింగులను దళితులకు కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.



మండల పరిధిలోని గొల్లగూడెం పంచాయతీలో నిరుపయోగంగావున్న నీటి పారుదలశాఖకు చెందిన 18 బిల్డింగులను నిరుపేదలైన దళితులకు కేటాయించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత కోరారు.బుధవారం మండలపరిధిలోని సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్‌ను కలిసిన ఆమె మండలంలోని పలు సమస్యలపై మాట్లాడారు.ఎలకలగూడెంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలని,గొంది గూడెం సమీపంలోని ఇసుకవాగుపై తుమ్మలచెరువు పంచాయతీలో లోతువాగుపై వంతెనలు పూర్తి చేయాలని కోరారు.రేషన్ షాపుల్లో వేలిముద్రలు పడని వృద్ధులకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రేషన్ ఇప్పించాలని కోరారు.

## ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం

అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.

మండలంలో మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం అస్తవ్యస్త మయింది.వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.వరి పొలాలు నదిని తలపిస్తున్నాయి.మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు పూర్తి స్థాయిలో నిండి రెండు అడుగుల మేర మత్తడి పారుతుంది.గొందిగూడెం సమీపంలోని ఇసుకవాగు తుమ్మలచెరువు పంచాయతీలో లోతువాగు పొంగి ప్రవహిస్తుండటంతో ప్రజలు వాగుల వద్దకు వెళ్ళకుండా వుండేందుకు సీఐ అశోకొరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.రెండు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మనుబోతులగూడెం ఎలకలగూడెం గొందిగూడెం రామవరం భీమవరం వెంకటాపురం మామిళ్ళవాయి గ్రామప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

## సైబర్ నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన

అశ్వాపురం,ఆగస్టు07,ప్రభాతవార్త.



మండల పరిధిలోని మిట్టగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వి రవీందర్‌రెడ్డి సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా వుండాలని అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు షేర్ చేయవద్దని కొత్త వెబ్‌సైట్‌లపై క్లిక్ చేయవద్దని,వీటి ద్వారా మీకు తెలియకుండానే మీ ఖాతాలోని డబ్బులు ఖాళీ అవుతాయని తెలిపారు.విద్యార్థులు మద్యం సిగరెట్ గంజాయి మత్తు పదార్దాలకు దూరంగా వుండాలని తెలిపారు.గత నెల ప్రారంభం నుండి అమలులోకి వచ్చిన నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.నూతన చట్టాలు కఠినతరంగా వుంటాయని అందుకని విద్యార్థులు కేవలం విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.అనవసర విషయాలలో జోక్యం చేసుకొని మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ అధ్యాపకసిబ్బంది సీఐ జి అశోకొరెడ్డి ఎస్సైలు సురేష్ తిరుపతిరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్ష బీభత్సం...- జిల్లాలో ఎడతెరిపిలేని వాన..- ఉదయం నుంచి కుండపోత వర్షం

**- లోతట్టు ప్రాంతాలు జలమయం... ఇళ్లల్లోకి చేరిన వరదనీరు**

**- పట్టణ ప్రాంతాల నుంచి మారుమూల గ్రామాలకు రాకపోకలు బంద్**

**- మాతాశిశు ఆస్పత్రికి వెళ్లే మార్గంలో వాగు పొంగి నిలిచిన రాకపోకలు**

**- ప్రజలు వాగులు దాటకుండా రహదారుల మూసివేత**

కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త: జిల్లాలో బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి



లేకుండా కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. ఉదయం నుంచి కుండపోత వరసంస కురియడంతో వాగులు, వంకలు, చెరువులు నిండిపోయాయి. పంట పొలాలు అన్నీ నీట మునిగాయి. చెరువులు మత్తడి పోశాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వరదనీరు చేరింది. కాలనీలన్నీ జలమయం అయ్యాయి. అసలు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునేంత వరకు వర్షం కురుస్తుండటంతో ప్రజలు బయటికి రావాలంటే ఇబ్బందులు పడ్డారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మారుమూల గ్రామాల నుంచి



పట్టణ ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. లోలెవెల్ వంతెనలు పొంగి పొర్లడంతో ఆయా గ్రామాల్లో రాకపోకలను బంద్ చేశారు.



అధికారులు ప్రజలకు ముందే సూచనలు చేశారు.

***- పట్టణ ప్రాంతాలకు మారుమూల గ్రామాలకు రాకపోకలు బంద్***

ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో పంట పొలాల్లోకి భారీగా వరదనీరు చేరింది. చుంచుపల్లి మండలంలోని పెనగడప పంచాయతీ నుంచి మాయలగూడెం వెళ్లే గ్రామం మధ్యలో ఉన్న వాగుపై ఏర్పాటు చేసిన లోలెవల్ వంతెనపై



నుంచి ఉధృతంగా వరదనీరు ప్రవహించడంతో ఆ గ్రామస్తులు ఎవరూ వాగు దాటకుండా ఉండేందుకు అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. రహదారికి ముళ్లకంపలతో దారిని మూసివేయడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అదే విధంగా



పాతకొత్తగూడెం నుంచి పెనుబల్లి గ్రామానికి వెళ్లే దారిలో మొర్రేడువాగుపై ఉన్న వంతెన మీదుగా వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు వెంటనే రహదారి గుండా ఎవరు ప్రయాణించకుండా ఉండేలా చర్యలు చేపట్టారు. రాకపోకలను నిలిపివేశారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పరిస్థితుల్లో కూడా బయటికి రాకూడదని అధికారులు తెలిపారు. కంచెలను చేశారు. చంద్రుగొండ మండల కేంద్రం నుంచి రావికంపాడు, గానుగపాడు



గ్రామంలోని చెరువు నిండి అలుగు పోయడంతో గత నాలుగు రోజుల క్రితం వేసిన వరి పొలాలు నీట మునగడంతో పాటు వరద ప్రవాహానికి వరి నాటు కొట్టుకుపోవడంతో పలువురు అన్నదాతలు తీవ్రంగానష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ వాగులు దాటకుండా ఉండేందుకు అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

***- జలమయంగా మారిన ప్రధాన రహదారి***



జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రధాన రహదారి మొత్తం జలమయంగా మారింది. రహదారి విస్తరణలో భాగంగా ఫోర్ లైన్ల రహదారి నిర్మాణంతో పాటు డ్రైనేజీని కూడా ఏర్పాటు చేశారు. అయినా కానీ నీరు పోకుండా రోడ్డుపైనే నిలిచిపోయింది. రామవరంలోని సెంటర్‌లో ఉన్న జాతీయ రహదారిపైకి భారీగా వరదనీరు చేరింది. అదే విధంగా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ వద్ద కొత్తగూడెం – ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ప్రొక్లైన్ సాయంతో కాలువ చేయించి నీరు పోయే మార్గం తీశారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో, లక్ష్మీదేవిపల్లి వద్ద ఉన్న ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు



పడ్డారు. జూలూరుపాడు మండలంలోని జోరువాన, లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి వర్షపునీరు చేరింది.

***- లోతట్టు ప్రాంతాలు జలమయం... ఇళ్లల్లోకి చేరిన వరదనీరు***

భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొత్తగూడెంలోని ఎల్‌పీసీ



కార్యాలయం సమీపంలోని ఇండ్లలోకి భారీగా వరదనీరు చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఇండ్లలోకి మోకాళ్లలోతు వరకు వర్షపునీరు చేరింది. పాతకొత్తగూడెంలో ఇళ్ల మధ్యలో వర్షపునీరు చేరడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరడంతో ప్రజలు, జిల్లా వాసులు ఇబ్బందులు పడ్డారు. పాల్వంచలోని



కిన్నెరసాని ప్రాజెక్టుకు చెందిన నాలుగు గేట్లను ఎత్తి 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదే విధంగా పంట పొలాల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే రైతులు వేసిన వరినాట్లు నీట మునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం



జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఆదివాసీ దినోత్సవం రోజున విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవమైన ఆగష్టు 9వ తేదీన దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్యకు ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఆగష్టు 9వ తేదీన అన్ని గ్రామాలకు చెందిన ఆదివాసీ యువతీ, యువకులు మహిళలు పెద్దలు లక్ష్మీనగరంలో జరిగే ర్యాలీ, అనంతరం జరిగే భారీ సభ సందర్భంగా సెలవు ప్రకటించాలని, అందులో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోయం కామరాజు, కొమరం దామోదర్‌రావు, తునికి కామేశ్వరరావు, కొర్సం రవి, తదితరులు పాల్గొన్నారు.

## చెదురుతున్న చారిత్రాత్మక ఆలయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




భద్రాచలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయం తూర్పు మెట్లకి సమీపంగా ఉన్న చారిత్రాత్మక కట్టడం అయిన కుసుమ హరినాథ స్వామి ఆలయం కృంగింది. దీంతో గుర్తించిన ప్రజలు అధికారులు సమాచారం ఇవ్వడంతో భద్రాచలం ఆర్డీవో దామోదర్ ఆలయాన్ని సందర్శించి తూర్పు మెట్లకి ఎదురుగా ఉన్న దుకాణాలన్ని ఖాళీ చేయించారు. కొండ కింద ఉన్న గుట్టతవ్వి షాప్‌ల నిర్మాణం చేపట్టడం వలన కుసుమ హరినాధన బాబా ఆలయంలో కళ్యాణ మండపం కృంగిందని నిర్ధారించారు. ఈ విషయంపై నివేదికలను ఉన్నతాధికారులకు పంపడంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆలయాన్ని తొలగింపు చర్యలను అధికారులు చేపట్టారు.

# ఎడతెరిపి లేని వర్షంతో ఆగమాగం-జలమయమైన వీధులు

**-పలుచోట్ల ఇళ్ళల్లోకి చేరిన వరద నీరు**

**-కిన్నెరసాని ఎడమ కాలువకు గండి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో చిన్న చిన్న చినుకులతో మొదలైన గాలివాన మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తూ వాగులు, వంకలు నిండిపోతున్నాయి. చెరువులు వర్షపు నీటితో నిండుతున్నాయి. రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి చాలా చోట్ల రోడ్లు జలమయమయ్యాయి. పలు చోట్ల ఇళ్ళల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పల్లపు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. నాళాలు చిన్నపాటి వాగులు తలపిస్తున్నాయి. వాగులన్నీ పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షం నిరంతరంగా కురుస్తుండడంతో వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు వర్షపు నీటితో నీళ్ళు నిలిచాయి. సైడ్ డ్రైన్లు సరిగ్గా లేకపోవడంతో వరద నీరు ఇళ్ళలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న





అంతర్గత రహదారులు వరద నీటితో నిండిపోవడం వంటి దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ఇదే దుస్థితి నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాగినేనిప్రోలు గ్రామంలో భారీ వర్షంతో కాలువలు సరిగ్గా లేకపోవడంతో వరద నీరు ఇళ్ళలోకి చేరడంతో మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లగా తక్షణమే స్పందించారు. స్థానిక సెక్రటరి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరద నీరు వెళ్ళే విధంగా సహాయక చర్యలకు తోడ్పాటు అందించారు. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి.



-కిన్నెరసాని ఎడమ కాలువకు గండి

ఎడతెరిపి లేని వర్షానికి కిన్నెరసాని ఎడమ కాలువ మండల పరిధిలోని వేపలగడ్డ - చెరువు కొమ్ము గ్రామం మధ్యలో ఎడమ కాలువ గట్టు గండి పడి భారీగా వరద నీరుతో పక్కనే ఉన్న పలువురు రైతుల పంట పొలాలు పూర్తిగా జలమయ్యాయి. రైతులు తేజావత్ బన్సీలాల్, లకావత్ చిరంజీవి, లకావత్ వెంకటేశ్వర్లు పొలాలు జలమయం అవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని నష్టపోయిన రైతులు కోరుతున్నారు. కాగా గండిపడిన ప్రాంతాన్ని తహసిల్దార్ ముజాహిద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. సుమారు 5 ఎకరాల పంట పొలాలు జలమయమయ్యాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారికి ఫోన్ ద్వారా సంప్రదించి గండిని పూడ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## గంజాయి రవాణా చేసినా, సేవించినా శిక్షార్హులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

చెయ్యి చెయ్యి కలుపుదాం .. మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం అంటూ బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అదనపు ఎస్సై నాగభిక్షం, సిబ్బందితో కలిసి గంజాయి నిర్మూలన వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ .. యువత చెడ మార్గంలో పయనించకుండా తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలని, వారి పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. వారి రోజువారీ కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. చెడు వ్యసనాలకు లోన్ అవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 8712682133,8712682135 నెంబర్లకు సమాచారం అందించి గంజాయి



రహిత మండలంగా, అలాగే గంజాయి రహిత జిల్లాగా చేయడంలో మండల ప్రజలు కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌరవరం ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు గ్రామమైన గౌరవరం గ్రామంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో 145 మంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వరపీడితులకు రక్తపూతలు సేకరించి ఆర్‌డీటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.రేణుకారెడ్డి విద్యార్థినిలతో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల పట్ల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి పరిశుభ్రత పాటించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ.హెచ్.ఎస్.నర్సమ్మ, వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, సురేష్, పార్వతి, సారిక, పలువురు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

### దుమ్ముగూడెం తహసిల్దార్‌గా అశోక్‌కుమార్ బాధ్యతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల నూతన తహసిల్దార్‌గా ఎం.అశోక్‌కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. గతంలో దుమ్ముగూడెం మండలంలో తహసిల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్‌రావుకు సిద్ధిపేట జిల్లా బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొన్ని రోజులు ఇంచార్జ్ తహసిల్దార్‌గా మణిధర్‌ను ఉన్నతాధికారులు నియమించారు. కాగా దుమ్ముగూడెం మండలానికి కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పనిచేస్తున్న ఎం.అశోక్‌కుమార్‌కు దుమ్ముగూడెం తహసిల్దార్‌గా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలను చేపట్టారు.

## ఆర్టీసీ బస్సు - స్కార్పియో వాహనం ఢీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి బైరాగులపాడు గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు - స్కార్పియో వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో స్కార్పియో వాహనంలో ప్రయాణిస్తున్న ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు చర్ల వైపు నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న స్కార్పియో వాహనాన్ని బైరాగులపాడు గ్రామ సమీపంలో ఢీ కొట్టింది. దీంతో స్కార్పియోలో ప్రయాణిస్తున్న విద్యారణ్య అనే వ్యక్తి కుడి చేతికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో దుమ్ముగూడెం పీహెచ్‌సీకు క్షతగాత్రుడిని తరలించి ప్రాథమిక వైద్య చికిత్సలు నిర్వహించారు. ఆర్టీసీ బస్సును అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ స్కార్పియో వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనల్లో దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాల్లో వైద్యశిబిరం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల ఎస్సీ బాలుర వసతి గృహం, ఎస్టీ వసతి గృహంలలో ఆరోగ్య ప్రభుత్వ వైద్యాధికారులు వైద్యశిబిరాలను బుధవారం ఏర్పాటు చేశారు. మొత్తం 135 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా అందులో జ్వరం ఉన్న విద్యార్థుల రక్తనమూనాను సేకరించిన పరీక్షలకు పంపించారు. మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ .. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధుల నుంచి మనం బయటపడవచ్చునని తెలియేశారు. బయట ఆహారాలు తినకపోవడం మంచిదని, వేడి చేసి చల్లార్చిన నీళ్ళనే తాగాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది వేణుగోపాల్, రాంప్రసాద్, నరసింహారావు, ధర్మారావు, గీత, స్వరూప, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. పెద్ద మిడిసిలేరులోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారిణి డా.దివ్యనయన ఆధ్వర్యంలో 162 మందికి విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో బాబురావు, హెల్త్ అసిస్టెంట్లు సుబ్బారావు, వీరమ్మ, ఆశా కార్యకర్త కుమారి, పీఈటీ రాధ, హస్టల్ ఏఎన్ఎం మౌనిక పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మువ్వాను కలిసిన మాజీ వైస్ ఎంపిపి దారా

దమ్మపేట,విజెన్సీ,ఆగస్టు ,7,ప్రభాతవార్త



;తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మువ్వా విజయబాబుని సత్తుపల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపేసిన దమ్మపేట మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జున్‌రావు .నంతరం గ్రామంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలపై మువ్వా సానుకులంగా స్పందించారు.వారితోపాటు సొసైటి డైరెక్టర్ చిన‌శెట్టి సత్యన్నారాయణ,రావెల్లి సురేష్‌లు ఉన్నారు.

## ఆత్మీయవీడ్కోల సన్మానం



దమ్మపేట,విజెన్సీ,ఆగస్టు ,7,ప్రభాతవార్త

;మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జడ్పిటిసి,ఎంపిపి,ఎంపిటిసిలకు ఆత్మీయవీడ్కోల సన్మాన కార్యక్రమాన్ని దారా మల్లికార్జునరావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళ పదవికాలం సంతృప్తిగా పూర్తిచేశామని ప్రజాసమస్యలపై తమకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఐదు సంవత్సరాలు తమతో కలిసి పని చేసిన అన్ని పంచాయతీల కార్యదర్శులను అభినందించారు.అనంతరం వారు నిర్వహించిన పదవి కాలానికి గుర్తుగా జడ్పిటిసి,ఎంపిపి,ఎంపిటిసి,కొఆప్షన్ సభ్యులను శాలువతో సత్కరించి షీల్డ్ బహుకరించారు.అలాగే ఎంపిడివోను,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులను సత్కరించారు. మండల పరిషత్ కార్యలయంలోని హాహిళలకు నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ కార్యాక్రమంలో పదవి విరమణ చేసిన ప్రజాప్రతినిధులు, ఎంపిడివో పంచాయతీల కార్యదర్శులు, పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి

**వర్షాలు తగ్గేంత వరకు ప్రజలకు అందుబాటులో ఉండండి**

**ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్**

సత్తుపల్లి, ఆగసు 7,ప్రభాతవార్త:



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా బుధవారం తెల్లవారుజామున నుండి సత్తుపల్లి మండలంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ప్రభావంవల్ల వాగులు,, వంకలు పొర్లి రోడ్లపైకి ఉధృతంగా నీరు చేరుకుంది. వాతావరణశాఖ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేయడంతో నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వశాఖలకు సంబంధించిన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఆదేశించారు. వర్షాలు తగ్గేంత వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే తనను సంప్రదించాలని ఎమ్మెల్యే డా. రాఘమయి కోరుతున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**కారేపల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం కారేపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆయా కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ముందుగా విశ్వనాధపల్లిలో మంగళవారం మృతి చెందిన తోటకూరి నాగేశ్వరరావు భౌతిక ఖాయాన్ని సందర్శించి, వారి కుమారుడైన తోటకూరి రాంబాబును పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామంలో ఇటీవల ఏదారి వెంకన్న భార్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన ముత్యాలగూడెంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పూనెం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి



చెందారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాణిక్యారంలో కాంగ్రెస్ నాయకులు ఈదర రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈదర రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కుమారులైన కాంగ్రెస్ నాయకులు ఈదర చలపతిరావు, ఈదర కోటేశ్వరరావులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎర్రబోడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిసాన్ కేత్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్ భార్య కడియాల రమాదేవి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నందున ఎమ్మెల్యే వారింటికి వెళ్ళి రమాదేవిని పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ ఐలయ్య, దారాంత్ వినోద్, గుగులోత్ శ్రీను, గుగులోత్ భీముడు, సొసైటి డైరెక్టర్లు హీరాలాల్, దేగల ఉపేందర్, పెద్దబోయిన ఉమాశంకర్, బాబులాల్, మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్ అలి, తాజుద్దీన్, మేదరి వీరప్రతాప్ (టోనీ) మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట

**వైరా, ఆగస్ట్07,(ప్రభాతవార్త):** లయనిజంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మల్టిపుల్ అవార్డుల కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వైరాకు లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్‌లకు అవార్డులు రావడం చాలా సంతోషదాయకమని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్





కాపా మురళీకృష్ణ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మల్టిపుల్ అవార్డుల కార్యక్రమంలో జిల్లాస్థాయిలో వుంద్రు శ్యామ్‌బాబుకు మహిళా సభ్యుల గ్రోత్‌కు ఎఫ్‌డబ్ల్యూసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతికి, లయన్స్‌క్లబ్‌వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావుకు , గ్రేట్ విజన్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మికి మల్టిపుల్ ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డులు అభినందనీయమని వైరా రెండు క్లబ్‌లు కూడా రాష్ట్రంలోనే అత్యధికంగా 20 లాప్టాప్‌లు, 105కుట్టుమిషన్‌లు, 15 వీల్‌చైర్‌లు, 10 ట్రైసైకిళ్ళు, 9 తోపుడు బండ్లు విద్యార్థిని, విద్యార్థులకు ఉన్నత చదువులు నిమిత్తం ఆర్థిక సహకారం పలు సామూహిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అత్యధిక స్థాయిలో కంటి ఆపరేషన్లు ఉచిత కంటి నిర్ధారణ కార్యక్రమాలు అవార్డు రావడం క్లబ్‌లకు గర్వకారణం అని అన్నారు. ఇక ముందు ముందు కూడా క్లబ్‌లు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు, గ్రేట్ విజన్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, కార్యదర్శి అబ్బూరి రమేష్, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, గంగవరపు



కిషన్‌రాయి, జాలా పుల్లారావు, ఉయ్యూరు రామకృష్ణ, తాడికొండ రాము, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, కొమ్మినేని శివ, జాల మహాలక్ష్మి, నూకల ప్రసాద్, నూకల వాసు, వై.బుచ్చిరామారావు, పులి కృష్ణార్జున్‌రావు, హనుమాయమ్మ, మాదినేని సునీత అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి లాప్టాప్ అందజేత

**వైరా, ఆగస్ట్07,(ప్రభాతవార్త):** వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న నివాస్‌కు రాయితీతో కూడిన రూ.40వేల లాప్టాప్‌ను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా బుధవారం ఎంకె టవర్స్ నందు అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులు నిరుపేద విద్యార్థులను లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా చేయూతనందించిందని విద్యార్థులకు రాయితీతో కూడిన లాప్టాప్‌లను అనేక మందికి అందించామని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు ఫీజులు నిమిత్తంపై చదువులు కోసంప్రోత్సహించామని అన్నారు. లాప్టాప్ అందుకున్న విద్యార్థులు చదువు పూర్తికాగానే మరొకరికి సహాయం అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వైరా వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు, సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్‌లు పెనుగొండ ఉపేందర్‌రావు, వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్‌లు పెనుగొండ ఉపేందర్‌రావు, వుంద్రు వరలక్ష్మి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు,తాటికొండ రాము, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, వై.బుచ్చిరామారావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, సెక్రటరీ జాల పుల్లారావు, కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్‌రాయి, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్‌కు జలకళ

**వైరా, ఆగస్ట్07,(ప్రభాతవార్త):** మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ జలకళతో నిండి తొనికిసలాడుతుంది. వైరా మండలంలో గత రెండు రోజులుగా కుండపోతగా వర్షం కురిసింది. దీంతో వైరా రిజర్వాయర్‌కు భారీగా వరదనీరు వచ్చి చేరింది. వైరా రిజర్వాయర్



నీటిమట్టం బుధవారం రాత్రికి 17.5 అడుగుచేఏరింది.రెండు రోజులుగా ఏన్కూరు, కొణిజర్ల, కామేపల్లి కురిసిన భారీ వ్రంతతో నిమ్మవాగు పగిడేఉంచి భారీగా రిజర్వాయర్‌కు వరదనీరు వచ్చి చేరింది. వైరా మండలంలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు 3.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉదయం వరకు 3.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 18.3 అడుగులుగా ఉంది. ఇంకా పది అంగుళాలు నీరు వచ్చి చేరితే వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకుంటుంది. ఇంకా వాగుల ద్వారా వరదనీరు భారీగా వచ్చి చేరుతుంది. వైరా మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ తర్వాత అత్యధిక వర్షపాతం నమోదైంది. వైరా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో ఆయకట్టులోని రైతులు వరి పంట సాగు చేసుకునేందుకు ముమ్మరంగా నారుమళ్ళు పోస్తున్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## .జామ్లా నాయక్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**కారేపల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :** గాదేపాడు మాజీ ఎంపీటీసీ భర్త సోనీ జామ్లా నాయక్‌ను బుధవారం రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. ఇటీవల జామ్లా నాయక్‌కు గుండెకు సంబంధించి స్టంట్ వేయడంతో కాంగ్రెస్ మండల నాయకులు వారి స్వగృహానికి వెళ్ళి నాయక్‌ను పరామర్శించారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సమాచారం తెలపడంతో ఫోన్‌లో జాంలా నాయక్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరలో ఇంటికి వచ్చి కలుస్తానని హామీ ఇచ్చారు. దయాకర్‌రెడ్డి సైతం ఫోన్‌లో పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. జామ్లా నాయక్‌ను పరామర్శించిన వారిలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్, ఎండి యాకూబ్ అలీ, దేగల ఉపేందర్, బాబురావు తదతరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ప్రత్యేక అధికారి ఆరా



**కారేపల్లి, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :** ఖమ్మం ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న కె అజయ్‌కుమార్ కారేపల్లి మండల ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించాక మండల పరిధిలోని గేట్ కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. వంటలు ఏలా చేస్తున్నారంటూ...? మధ్యాహ్న భోజన కార్మికులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం సరిగా పెడుతున్నారా అంటూ..? విద్యార్థులను అడిగి తెలుసుకుని, వారితో పాటు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎం రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నంబూరి వారి నిశ్చితార్థ వేడుకలు

**వైరా, ఆగస్ట్07,(ప్రభాతవార్త):** వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు నంబూరి రామారావు, శ్రీదేవి దంపతుల కుమారుడు భార్గవసాయి నిశ్చితార్థ జంగారెడ్డిగూడెంలో తడికమళ్ళ వారి అమ్మాయితో నంబూరు వారు నిశ్చయ తాంబూలాలను బుధవారం అందుకున్నారు. నిశ్చితార్థ కార్యక్రమంలో పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్‌రావు కొల్లా రాంబాబు, తాడికొండ రాము, మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు రాయపూడి వెంకటేష్, రజని దంపతులు నాళ్ళ నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి దంపతులు నిశ్చయతాంబూలాల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

**- రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగటంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు**

**- బిల్లుపాడును వాగును పరిశీలించిన తహాశీల్దార్, ఎస్సై**

*తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త*

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. బిల్లుపాడు, వెంగన్నపేట గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగి ప్రవహిస్తుండటంతో ఐదు గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే తల్లాడ నుండి గొల్లగూడెం, కిష్టాపురం వెళ్ళే వాగు కూడా పొంగి ప్రవహిస్తుండటంతో అటు మంగాపురం, ఇటు గాంధీనగర్ తండా మీదుగా తిరిగి వెళ్ళాల్సి వస్తుంది. దీంతో



చెరువులు కళకళలాడుతున్నాయి. కొన్ని చెరువుల్లో నీరు పుష్కలంగా చేరడంతో అలుగులు పారుతున్నాయి. గురువారం వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు చేస్తున్న నేపథ్యంలో పంట పొలాల్లోకి నీరు చేరగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**బిల్లుపాడును వాగును పరిశీలించిన తహాశీల్దార్, ఎస్సై...**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ




వర్షాలకు బిల్లుపాడు నుండి కొత్త వెంకటగిరి వెళ్ళే వాగును తహాశీల్దార్ వి. రవికుమార్, ఎస్సై బి. కొండలరావు, గిర్దావర్ ఎం. భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బిల్లుపాడు క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వెళ్ళకుండా ట్రాక్టర్ ట్రక్కులను అడ్డం పెట్టారు. ఈ సందర్భంగా వరద ఉధృతి తగ్గకపోతే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని నీటి సంఘం మాజీ అధ్యక్షుడు అనుమోలు బుద్ధిసాగర్ వాపోయారు.

## ఎడతెరపి లేని వర్షంతో ఇబ్బందులు



*కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గాను మండల పరిధిలోని కొత్తబోడిమల్లెలో ప్రతాప్‌రెడ్డికి సంబంధించిన రేకుల షెడ్డు కూలిపోవడం, గృహంలోకి వరద నీరు రావడం పేరువంచ, అంబేద్కర్ నగర్ గృహాలలోకి వరద నీరు రావడంతో ముగ్గు వెంకటాపురం పాఠశాలలో నీరు చేరుకుంది. పెద్దకోరుకొండి, యజ్ఞనారాయణపురం, చిన్న కోరుకొండి తదితర



పాఠశాలల్లో వర్షపు నీరు చేరడం వలన వీధులన్నీ జలమయ్యమయ్యాయి. ముగ్గు వెంకటాపురం, పెద్ద కోరుకొండి తదితర పాఠశాలల్లోకి వర్షపు నీరు చేరడం వలన విధులకు ఆటంకం కలిగి, విద్యాబోధనకు ఇబ్బంది కలిగినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

**రాకపోకలకు స్తంభన...**

భారీ వర్షాల కారణంగా కల్లూరు, లక్ష్మీపురం మధ్య పెద్ద చెరువు అలుగు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో లక్ష్మీపురం, కొత్త బోడిమెల్ల గ్రామాలకు గ్రామాలలోని ప్రజలకు రాకపోకలు ఆగిపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడ్డారు. తహాశీల్దార్ పులి సాంబశివుడు, ఎస్సై షాకీర్, ఎంపిడిఓ చంద్రశేఖర్, పంచాయితీ ఈఓ నాగేశ్వరరావు, జల వనరుల శాఖ అధికారులు, రాకపోకలు సాగకుండా పర్యవేక్షిస్తున్నారు.



**నిలిచిపోయిన రాకపోకలు..**

కల్లూరు మండలం, కొత్త నారాయణపురం పంచాయితీ పరిధిలోని నూతన వెంచర్ సమీపంలో మారేశ్వరరావుతో పాటు మరి కొంత మంది గృహాలు భారీ వర్షానికి నీటమునిగాయి. ఇళ్ళ నుంచి బయటకు రావలంటేనే రాకపోకలు నిలిచిపోయాయి.

## నేడు కృష్ణమూర్తి, ప్రేమలతల సంతాప సభ

*తల్లాడ, ఆగస్టు 07, ప్రభాతవార్త*



స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో గురువారం ఉదయం గం. 10.30లకు జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ఆయన సతీమణి ప్రేమలతల సంతాప సభ నిర్వహిస్తున్నట్లు కుమారుడు జక్కంపూడి కిషోర్, జక్కంపూడి రాము తెలిపారు. సుదీర్ఘ రాజకీయాల్లో జక్కంపూడి మండలాభివృద్ధికి చేసిన కృషిని సంతాప సభలో ఆయన సహచరులు వెల్లడిస్తారని, మండల వ్యవస్థ అమలయ్యాక జక్కంపూడికి గ్రామస్థులు ఓ వాహనాన్ని కానుకగా ఇచ్చిన సంఘటన కూడా సంతాప సభలో వెల్లడించనున్నారు. సంతాప సభకు గుత్తా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, జక్కంపూడి సహచరులు సంతాప సభలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కార్యాలంలో వేడుకలు

*సత్తుపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ రవి బాబు, ఆధ్వర్యంలో బుధవార జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మూడవ వార్డు కౌన్సిలర్ మేకల భవానీ, నర్సింహారావు దంపతులు నిరుపేదలకు నిత్యవసర సరుకులు, పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు , సిబ్బంది పాల్గొని మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శంకర్‌రావు, ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, వల్లభనేని పవణ్, మేకల నర్సింహారావు, నడ్డి ఆనందరావు, మిద్దె శ్రీను తదితరులున్నారు.

## నిధులు లేక నిలిచిపోయిన కల్లూరు షాదీఖానా

*కల్లూరు, ఆగస్టు 07, ప్రభాతవార్త*



కల్లూరు గ్రామ పంచాయితీ పరిధిలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన షాదీఖానా పనులు నిధుల లేక మధ్యలో నిలిచిపోవడంతో ముస్లిం సోదరులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కట్టిన షాదీఖానా అరకొరగా ఉండటంతో ఫంక్షన్లు, పెళ్ళిళ్ళు తదితర కార్యక్రమాలకు నిర్వహించుకొనుటకు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు ఈ విషయం తెలిపారు. సగం పనిలో మిగిలిపోయిన షాదీఖానాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని ముస్లిం సోదరులు కోరుతున్నారు.

## ఎంగేజ్‌మెంట్ వేడుకల్లో పాల్గొన్న డా. మట్టా



*సత్తుపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ వ్యక్తిగత సహాయకులు గంగారం గ్రామానికి చెందిన కొండపల్లి మహేష్, పావణిల నిత్య తాంబూలు పశ్చిమగోదావరి జిల్లా, భీమడోలు మండలం, వడ్లపట్ల గ్రామంలో బుధవార జరిగిన కార్యక్రమంలో ఆయన హాజరైనారు. పై ఇరువు దంపతులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాస్, ఇమ్మనేని ప్రసాద్‌రావు, బత్తుల భరత్, కొత్తపల్లి శివ, ఇరువాడ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్



*సత్తుపల్లి, ఆగస్టు 07, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కుకు ఎదురుగా వేంచేసి యున్న శ్రీ హరిహరాత్మజ అయ్యప స్వామివారి దేవాయలంలో బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దేవస్థానానికి చేసినటువంటి సేవలను కొనియాడుతూ చైర్మన్ మహేష్‌ను ఈ సందర్భంగా శాలువాలతో స న్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే :



మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని పాత సెంటర్ సమీపంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో బుదవారం జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై కేక్ కట్ చేసి చైర్మన్ మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు కౌన్సిలర్‌లు షేక్. చాంద్‌పాషా, అనీల్, రఘు, వల్లభనేని పవణ్, పర్వతనేని వేణు, నాగు, మిద్దె శ్రీను, వెంకన్న, వినుకొండ వెంకటేశ్వరరావు, రాజ్ కుమార్, సతీష్, శర్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

గ్రామాలలో పని చేసి గ్రామ పంచాయతీ పారిశుద్యపు కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు గత ఎనిమిది, తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి నందు ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మిక వర్గం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోరాటాలు చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల కోసం రూ.150




కోట్లు పైగా నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు. ఈ నిధులలో ఏడు కోట్లకు పైగా జిల్లాలకు సంభందించిన డిపివోలు, డిఎల్‌పివోలు తమ సొంత ఖర్చులకు వినియోగించుకోవడం, గ్రామ పంచాయతీ నిర్వహణ లోని ట్రాక్టర్ల ఈఎంఐ పేరిట పెండింగ్ బిల్లులు అంటూ ఇష్టానుసారంగావినియోగించుకోవడం, కొన్ని చోట్ల గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ల సంతకాలు కాలేదని చెబుతున్నారన్నారు. ఎస్‌టివోల చెక్కుంది, టోకెన్ నెంబర్లు వచ్చాయంటూ స్పెషలాఫీసర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరికొన్ని సాకులు చెపుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీలలో పారిశుద్యపు కార్మికులకు వేధింపులు, పనిభారం బాగా పెరిగిపోయిందని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆంధోళనలు చేపడతామని ఆయప తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమర్లపూడి అప్పారావు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకుడు కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని మంత్రి పొంగులేటికి వినతి



**కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50కార్లలో జిల్లా యాదవ ముఖ్య నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్ళి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యలను కలిసి వినతిపత్రం ఇచ్చి ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదని చట్ట సభలలో కనీసం ఎమ్మెల్సీగా కానీ కూడా చేయలేదని, ఈసారి ఎలాగైనా చట్ట సభలలో ఎమ్మెల్సీగా , జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా డీసీసీబీ చైర్మన్, ఖమ్మం జిల్లాలో మేయర్లు, కార్పొరేషన్ చైర్మన్, కార్పొరేటర్‌లు, జడ్పీటీసీ,ఎంపీపీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా రాజకీయ చైతన్యం కలిగిన జిల్లా అని,జిల్లాలో 2లక్షల ఓట్లు కలిగిన యాదవులకు దశాబ్దాలు తరబడి రాజకీయ ప్రాతినిధ్యం లేదని,దానివలన అభివృద్ధికి దూరంగా ఉంటున్నారని, ఇకనైనా రాజకీయ నాయకులు మేలుకొని, చిత్తశుద్ధితో కురుమ యాదవులకు న్యాయం చేయాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో జడ్పీటీసీ, ఎంపీపీలు, చట్ట సభలలో ఎమ్మెల్సీ, రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని, ఇప్పటివరకు కురుమ యాదవులను రాజకీయంగా వాడుకున్నారే... తప్ప ఏలాంటి అవకాశాలు ఇవ్వలేదని, రాజకీయ పార్టీలు మా వినతులను స్వీకరించి మాకు అవకాశం ఇప్పించాలని, లేని యెడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మా ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన వీరభద్రం, దుబాకుల వెంకటేశ్వర్లు, ఇమ్మడి రామనాథం, పుచ్చకాయల కృష్ణ, మొగిలి అప్పారావు, దొడ్డ శ్రీను, మేకల సైదులు, మారుతీ ఎట్టయ్య, మెంటం కృష్ణ, పుట్ట ఉపేందర్, బరిగెల రామ్మూర్తి, వీరభద్రం, బండారి మోహన్, అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, మెండెం శ్రీను, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బండారి ప్రభాకర్, సత్తి వెంకన్న, మీగడ శ్రీను, కన్నెబోయిన సీతారామయ్య, సారపాక సత్యనారాయణ, గుమ్మా రోశయ్య, యనుముల రాము, రుక్మిణి యాదవ్, ఇమ్మడి తిరుపతిరావు, మెండెం వెంకటేష్, పగడాల మధు, దుప్పటి రవి, గూడే భద్రయ్య, పల్లెబోయిన శ్రీనివాస్, కంబాల ముసలయ్య, మద్దిని గుట్టయ్య, చింతలచెరువు కోటేశ్వరరావు, మేకల మల్లిఖార్జునరావు, జోనబోయిన పాపయ్య, పొదిలి సతీష్, మాదాల లింగయ్య, కాసు మల్లేష్, పంపాద్రి, చిలకల రామకృష్ణ, భారీ విజయ్, సత్తి చిట్టిబాబు, మంద నాగేశ్వరరావు, నరేష్, పొదిలి భూపతి, మేకల అశోక్, మురారి, లింగస్వామి, పచ్చిపాల వెంకట్, శ్రీకాంత్, మాదనబోయిన శ్రీను, సోమనబోయిన మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి బలోపేతానికి కృషి చేయండి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి వరకు బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు బిజేపి శ్రేణులు కృషి చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. గ్రామాల లోని అపరిష్కృత సమస్యల పరిస్కారం కోసం బిజేపి పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన చెప్పారు. బుధవారం రాజారామ్‌పేట గ్రామ బిజేపి బూత్ అధ్యక్షుడుగా కంటు లక్ష్మీనారాయణను ఆయన నియామకం చేసి నియామకం పత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, బిజేపి మండల నాయకులు కంటు గోపి, గణపారపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో చినుకుపడితే చిత్తడిగా మారుతున్న రహదారులు





**కామేపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్లలో రహదారులు అధ్వాన్నంగా మారాయి.గత 2రోజులుగా కుండపోతగా కురుస్తున్న వర్షాలకు రహదారులు చిత్తడి చిత్తడిగా మారడంతో కాలనీ వాసులకు నడకే నాట్యంగా మారింది.వాహనదారులు కూడా అష్టకష్టాలు పడుతున్నారు.ప్రభుత్వం, అధికార యంత్రాంగం రహదారుల అభివృద్ధికి సత్వరమే చర్యలు తీసుకోవాలని, తద్వారా అవస్థలను తొలగించాలని గ్రామస్తులు బుధవారం డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ముచ్చర్లఏన్కూర్ ప్రధాన రహదారిలో బిసి కాలనీ వద్ద రోడ్డు భారీగా దెబ్బతిని గుంతలు పడి చాలా రోజులు అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసహానాన్నివ్యక్తం చేస్తున్నారు.గుంతలు ప్రమాదభరితంగా ఉండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రయాణీకులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల పాలుఅవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సత్వరమే ఆర్అండ్‌బి అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన ప్రధాన రహదారిపై ఏర్పడి ప్రమాదభరితంగా గుంతలను పూడ్చివేయాలని,రోడ్డు ప్రమాదాలను అరికట్టినిండు ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు,వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నిరుపేదలకు సాయం చేసి మానవత్వం చాటుకోండి



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

సమాజం లోని నిరుపేద ప్రజలకు ఆర్యవైశ్య కులస్తులు తప్పని సరిగా సహాయం చేసి మానవత్వం చాటుకోవాలని నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, స్థానిక పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి వెల్లడించారు. మానవ సేవే మాధవ సేవ, సమాజమే దేవాలయం అని భావించే ఆర్యవైశ్య కులస్తులు నిరుపేద కుటుంబాలకు తగిన విధంగా సహాయం చేసి ఆదుకోవాలని వారు చెప్పారు. నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి, పట్టణ వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, సరస్వతి దంపతులు తమ వైఎస్సార్ కిరాణం దుకాణం స్థాపించి 40 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా బుధవారం నేలకొండపల్లి గ్రామంకు చెందిన 15మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యంను సదరు కిరాణం దుకాణం యజమాని యర్రా నాగేశ్వరరావు, సరస్వతి దంపతులు పంపిణీ చేసి తమ ధాతృత్వంను ఘనంగా చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల నిరసనదీక్షలు



**నేలకొండపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**

దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్ ఆర్ సెంటర్ నందు నిరసన దీక్షలు చేపట్టారు. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠినచర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన దీక్షలకు నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షులు బాకి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, వీరన్న, రాము, చారి, నాగరాజు, జరపమ్మ, పుల్లయ్య, నారాయణ, సత్యనారాయణ, నరేష్, నాగరాజు, బచ్చలకూరి పుల్లయ్య, ప్రకాశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం జలమయం ..!








-రోజంతా వానజోరు

-నీటితో నిండిన పుణ్యక్షేత్రం

-రామాలయం పరిసరాలు జలమయం

-భద్రాద్రిలో జనజీవనం అస్తవ్యస్తం

-పెరుగుతున్న గోదావరి - పొంగుతున్న వాగులు

భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం జలమయం అయింది. ఈ సారి వరదతో కాదు .. వర్షపు నీటితో .. కుండపోతగా కురిసిన వర్షంతో పట్టణం నీటితో నిండిపోయింది. రామాలయం పరిసరాలు సైతం వాన నీటితో మోకాళ్ళలోతు నీటిలో నడవాల్సిన పరిస్థితి దాపురించింది. సమీప దుకాణాలు, ఇండ్లు వాననీటితో జలమయం అయ్యాయి. శివారు లోతట్టు కాలనీలు వర్షపు నీటితో అతలాకుతలంగా మారాయి. గతంలో చూడనంత వాన కురవడంతో పట్టణం తడిసి ముద్ద అయ్యింది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మరోవైపు గోదావరి వరద పెరుగుతోంది. ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మళ్ళీ భద్రాద్రికి వరద ముప్పు పొంచి ఉంది. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వానలతో జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి.

-రోజంతా వానజోరు

ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో భద్రాచలం పుణ్యక్షేత్రం జలమయమైంది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం కురిసిన భారీ వర్షంతో భద్రాచలం రామాలయం ప్రాంతం నీటితో నిండిపోయింది. అన్నదాన సత్రంలోకి వర్షపు నీరు చేరుకుంది. రామాలయం సమీప విస్తా కాంప్లెక్స్ వర్షపు నీటితో జలమయమైంది. దీంతో సమీప దుకాణాలు, ఇళ్ళు నీట మునిగాయి. పట్టణంలోని లోతట్టు కాలనీలు, వర్షపు నీటితో నిండిపోయాయి. ఒక్కసారిగా కుండపోత వర్షం కురవడంతో పట్టణంలోని డ్రైనేజీలన్నీ నిండిపోయి కాలనీలోని రోడ్లపై వర్షపు నీరు చేరుకుంది. మోకాల్లోతు నీటిలో ప్రజలు రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. రామాలయ పరిసరాలు జలమయం కావడంతో భక్తులు ఇబ్బందులకు లోనయ్యారు. కరకట్ట స్లూయిస్‌లు ఓపెన్ కాకపోవడంతో కూడిన మురుగునీరు ఎక్కడక్కడే పట్టణంలో నిలిచిపోవడంతో పట్టణమంతా నీటితో నిండిపోయింది. అనంతరం స్లూయిస్‌లు ఓపెన్ చేసి మోటార్ల ద్వారా పట్టణంలోని వర్షపు నీరును గోదావరిలోకి విడిచిపెట్టారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పట్టణంలో కాస్త వర్షం నీరు తొలగించారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ హుటాహుటిన భద్రాచలం చేరుకుని జలమయమైన ప్రాంతంలో పర్యటించారు. స్థానిక అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణంలో రంగనాయకగుట్టపై ఉన్న కుసుమ హరినాథబాబా ఆలయ మండపం భారీ వర్షంతో కిందకు కుంగటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గుట్టపై నుంచి బండరాళ్ళు జారి పడడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బుధవారం జోరు వర్షం పడింది. చుంచుపల్లి మండలం గరిమలపాడు వద్ద 75.3 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. భద్రాచలం వద్ద 60, లక్ష్మీదేవిపల్లి 55.0, దమ్మపేట 51.5, సుజాతనగర్ 51 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జోరు వానలతో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భద్రాచలం వద్ద క్రమేపీ గోదావరి పెరుగుతోంది. బుధవారం రాత్రి 7 గంటలకు భద్రాచలం వద్ద 35 అడుగుల గోదావరి నీటిమట్టం నమోదైంది. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద నీరు చేరుకుంటోంది.



## జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్

బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవీకాలం ఈనెల 6తో ముగిసిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజాపరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎస్.వినోద్, డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా ప్రజా పరిషత్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ సిఈగా వెళ్లనున్న ఎస్.వినోద్‌ను కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ ఎస్.వినోద్, డిప్యూటీ సిఈఓ నాగలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా సింగరేణి ఉద్యోగ పరీక్షలు

- సీఎండీ బలరామ్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు7 - ప్రభాతవార్త:

సింగరేణి ఉద్యోగ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు సంస్థ సీఎండీ బలరామ్ ప్రకటించారు. ఈనెల 6,7 తేదీల్లో 7జిల్లాల్లోని 32 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఉద్యోగ పరీక్షలకు 29,291మంది అభ్యర్థులు హాజరయ్యారని, హాజరుశాతం 84శాతంగా నమోదయిందని తెలిపారు. ప్రశ్నాపత్రం 'కీ'ని వారంరోజుల్లో విడుదల చేస్తామన్నారు. దానిపై అభ్యంతరాలను స్వీకరించడానికి గడువు ఇస్తామని, ఈ నెలాఖరులోగా ఫలితాలను వెల్లడి చేస్తామన్నారు. గత నెల 20,21 తేదీల్లో 277 పోస్టులకు, తాజాగా 327పోస్టుల పరీక్షలను విజయవంతంగా నిర్వహించడంతో సంస్థ నిర్దేశించుకున్న 599 ఎక్స్‌టర్నల్ పోస్టుల సంబంధించిన పరీక్షలు పూర్తిచేశామన్నారు. పరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, బయోమెట్రిక్, ఐరిష్ పరికరాలతో అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీలను నిర్వహించి, సీసీ కెమెరాల నిఘాతో పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్



రూంలో పరీక్షల నిర్వహణ తీరును సీఎండీ పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయానికి అవకాశం లేదని, రికమండేషన్లకు తావులేదని, సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా మోసగాళ్లు మాయమాటలు చెప్తే నమ్మి మోసపోవద్దని వారి వివరాలను సింగరేణి విజిలెన్సు, పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు.

| పోస్టులు - ఖాళీల సంఖ్య | పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య |
|---|---|
| మేనేజ్‌మెంట్ ట్రెయినీ (ఈఅండ్‌ఎం) 42 | 7965 |
| మేనేజ్‌మెంట్ ట్రయినీ(సిస్టమ్స్) 07 | 1708 |
| జేఎంఈటీ 100 | 5001 |
| అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రెయినీ (మెకానికల్) 09 | 1921 |
| అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రెయినీ (ఎలక్ట్రికల్) 24 | 3491 |
| ఫిట్టర్ ట్రెయినీ 47 | 3666 |
| ఎలక్ట్రీషియన్ ట్రెయినీ 98 | 5539 |

## వైద్యం కోసం బాలింతలు, చిన్నారులకు వరద కష్టాలు

- చినుకు పడితే చాలు... ఆస్పత్రి జలదిగ్బంధమే

కొత్తగూడెం, ఆగస్టు 7 - ప్రభాతవార్త

బుధవారం కురిసిన భారీ వర్షానికి రామవరంలోని మాతాశిశు కేంద్రానికి రహదారి లేకుండా బాలింతలు, చిన్నారులు వైద్యం కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. వరదల వల్ల బాలింతలు, చిన్నారులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ఆయన ఆస్పత్రి వద్దకు బుధవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఉన్న ఏకైక మాతాశిశు కేంద్రానికి రోజుకు సుమారు 200 మంది వైద్య సేవల కోసం వస్తుంటారని, అదే విధంగా జిల్లాలో ఏకైక ఆస్పత్రి కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి గర్భిణీలు ఇక్కడికి వచ్చి డెలివరీలు చేపించుకుంటారని తెలిపారు. బుధవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలకు ఆస్పత్రిలో ఉన్న రోగులు బయటకు వెళ్లడానికి బయట నుంచి రోగులు లోపలికి రావడానికి రహదారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వందెన మీదకు మోకాళ్లలోతు నీళ్ల చేరడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన ఆస్పత్రి చిన్నపాటి వర్షానికే రహదారి లేకుండా ఉండటం అంటే పాలకులకు, అధికారులకు పేద ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జమాల్ పాషా, మురళి, సయ్యద్ పాషా, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ మోడల్ హైస్కూల్లో చెన్నారావుపేట పోలీసు వారి ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.స్వచ్ఛధనం,పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు నెక్కొండ సీఐ చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడుకొని పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్యార్థులు చదువులతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌కు కంప్యూటర్ అందజేసిన సంఘమిత్ర ట్రస్ట్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు వారికి అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం కొరకై జంగేడు ప్రభుత్వ పాఠశాలకు బుధవారం కంప్యూటర్ సిస్టంను సమకూర్చినట్లు సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ మరియు హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జంగేడు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చిలువేరు అశోక్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు సంఘమిత్ర ట్రస్ట్ ముందుకు వచ్చి విద్యార్థులకు కంప్యూటర్ సిస్టం అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## కోటగుళ్లకు రూ.5వేలతో పూజ సామాగ్రి వితరణ

గణపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా వరంగల్‌లో నివాసం ఉంటున్న వెనిశెట్టి పంచాక్షరయ్య, రాజకుమారి, బచ్చు పున్నమ్ చందర్ లత, బాదం రాజేంద్రప్రసాద్ శైలజ దంపతులు రూ. 5 వేలతో స్వామివారికి పూజా సామాగ్రిని అందజేశారు. శ్రావణమాసం చవితి బుధవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజ సామాగ్రి అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## సచ్ఛ పచ్ఛదనంలో భాగస్వాములు కావాలి

పాలకుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో స్వచ్ఛ పచ్ఛదనం కార్యక్రమంలో ఎంపీడీవో రాములు పాల్గొని పరిసరాల పరిశుభ్రత, సైడ్‌కాలువలను వాటిలో కూరుకపోయిన చెట్లను తొలగించడంవల్ల పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. దోమల నుంచి అరికట్టేందుకు చెత్త చెదారం తొలగించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, కార్యదర్శి లింగయ్య, బెల్లి దేవేందర్, గ్రామసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లుతున్న ఆలయ ఉద్యోగులకు సన్మానం

పాలకుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బదిలీపై వెళ్లుతున్న ఆలయ ఉద్యోగులు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆలయ అర్చకులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఉద్యోగి బదిలీ సహజమని, ఆలయ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఆలయంలో పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ బండారు శ్రీనివాస్, సిద్దేశ్వరస్వామి ఆలయం కొడవటూరుకు బదిలీకాగా, బోనగిరి అశోక్ శ్రీకోదండ రామస్వామి ఆలయం నవాబుపేటకు బదిలీ అయ్యారు.

## జోరువానలు..పొంగిపొర్లుతున్న వాగులు

కరకగూడెం,ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.కరకగూడెం మండలంలో బుధవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు వాగులు,వంకలు పొంగుతున్నాయి.మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయంఏర్పడింది.పంటలకు కూడా నష్టం వాటిల్లుతోంది.పొంగుతున్న వాగులను అధికారులుపరిశీలించారు.ఘటనా స్థలాలవద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ప్రజలను అప్రమత్తం చేశారు.భారీ వర్షాలు ఉన్నందున రహదారులు కోతకు గురవుతున్నాయని అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగప్రసాద్.ఇంచార్జ్ ఎంపీడీవో కుమార్,ఎస్ఐ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే

డిండి, ఆగస్టు 7,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. బుధవారం డిండి మండలకేంద్రంలోని ఈజె గార్డెన్‌లో జరిగిన సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 67 మంది లబ్ధిదారులకు 20లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి,నాగార్జున రెడ్డి, జంగారెడ్డి మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, మూడవత్ భీముడు లక్పతినాయక్,లక్ష్మారెడ్డి,రామ లక్ష్మయ్య, పర్వతాలు, పోషాల్, పోలం లక్ష్మణ్, వావిళ్ళ సలయ్య, ఏం ఎ ఖలీం, గడ్డమీది సాయి,పున్న దినేష్, సాయిబాబా,ఉమర్ ఖాదర్ రహీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం అంటే అంటే పండుగ

డిండి, ఆగస్టు 7,ప్రభాతవార్త

డిండి మండల పరిధిలోని వీరబోయినపల్లి గ్రామ సమీపంలో డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నుల భూమి పూజ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నెల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్య కార్మికులకు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. 9నెలలో ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ,అన్నిశాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి దేవేందర్ రావు, సిరాజ్ ఖాన్, జాలె నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

## కూలీల కొరత.. ఖర్చుల మోత

**జోరందుకున్న వ్యవసాయ పనులు**

**వరినాట్లకు దొరకని కూలీలు**

**ఎకరానికి 6 వేలకు పైగా వ్యయం**

**ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న కూలీలు**

కరకగూడెం,ప్రభాతవార్త:



ఈ ఏడాది వానలు సమృద్ధిగా పడడంతో చెరువులు నిండాయి.పంటలకు సరిపడా నీరు ఉండడంతో మండలంలో రైతాంగం పెద్ద ఎత్తున సాగుకు సిద్ధమైంది.అన్ని ప్రాంతాల్లో వరినాట్లు జోరందుకోవడంతో కూలీలకు డిమాండ్ ఏర్పడింది.నాటు వేసేందుకు కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఎకర పొలంలో నాటు వేసేందుకు రూ.5 వేలలోపు అవుతుండేది. ఈ ఏడాది కూలీల కొరతతో ఎకరానికి రూ 6 వేల నుంచి 7 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది.నాటు వేసేందుకు మహిళలకు రూ 350.పురుషుడికి 500 ఇస్తున్నారు గ్రామాల్లో మహిళలు జట్టుగా ఏర్పడి ఎకరానికి రూ.5500 నుంచి 6 వేల వరకు తీసుకుంటున్నారు.దూరమైతే ఆటో ఖర్చులను రైతులే భరించాల్సి వస్తుంది.కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది దాంతో పలువురు రైతులు తమ పొలాల్లో నాటు వేసేందుకు ఇతర ప్రాంతాలనుంచి రప్పించుకుంటున్నారు తాజాగా కరకగూడెం మండలంలో వరినాట్లు వేసేందుకు ప్రత్యేకంగా బెంగాల్ నుంచి కూలీల దిగుమతి చేసుకుంటున్నారు.పది మంది చొప్పున మగవారు బృందాలుగా ఏర్పడి ఎకరాకు ఇంత అని గుత్తా మాట్లాడుకుంటున్నారు.ఎకరాకు 5500 తీసుకుంటున్నారు.10 మంది బృందం కూలీలు ఒక్కరోజులో మూడెకరాల వరకు నాట్లు వేస్తున్నారు.స్థానికంగా ఉన్న కూలీలకు కూలి రేట్లు అధికంగా ఉండడంతో రైతులంతా బయటనుంచి కూలీలను తెచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు.సాధారణంగా స్థానికంగా ఒక మగ మనిషికి

ఒక్కరోజు కూలీ కింద వెయ్యి రూపాయల నుంచి పన్నెండు వందల వరకు ఇస్తుండగా ఆడవారికి ఐదు వందలనుంచి ఏడు వందల వరకు ఇస్తున్నారు పైగా పనికూడా సాగడం లేదని రైతులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో స్థానికులకంటే ఇతర ప్రాంతాల వారే బెటర్ అని భావిస్తున్న రైతులు ఇతర ప్రాంతాలనుంచి కూలీలను తీసుకవస్తున్నారు అంతే కాదు బెంగాల్ నుంచి వస్తున్న మగవారి బృందం నాటును నిటారుగా నిలబడేటట్లు వేయడంతో దిగుబడి అధికంగా వస్తుందనే నమ్మకం కూడా రైతులలో ఏర్పడింది.అన్నిటిని బేరీజు వేసుకుంటున్న రైతులు బెంగాల్ కూలీలే బెటర్ అని భావిస్తున్నారు

**ముదురుతున్న నార్లు**

కూలీల కొరతతో రైతులు పోసుకున్న వరినార్లు ముదిరిపోతున్నాయి.20 రోజుల నుంచి 40 రోజులలోపు వరినాట్లు వేసుకోవాల్సి ఉండగా కూలీలు దొరక్క నాటుకు ఆలస్యమవుతోంది.నారు పోసుకొని రెండు నెలలు దాటుతున్న దొరకని పరిస్థితి ముదిరిన నాటు వేస్తే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉండడంతో వ్యయం ఎక్కువైనా తప్పని సరి పరిస్థితుల్లో నాటు వేసేందుకు అదనంగా చెల్లించి కూలీలను తీసుకొనివచ్చి నాటు వేయించుకుంటున్నారు.ఆయా ప్రాంతాల్లో రైతులు రవాణా ఖర్చులు భరించి ఇతరు ప్రాంతాల నుంచి కూలీలను తీసుక వెళ్లి నాట్లు వేయించు కుంటున్నారు.

**అందరూ ఒకేసారి నాట్లు వేయడంతోనే ఇబ్బంది**

మండలంలో ఈ ఏడాది వానాకాలంతో 16 వేల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా ఇప్పటి వరకు సుమారు 10 వేల ఎకరాల్లో నాట్లు పూర్తి ఆయ్యాయి.అందరూ ఒకేసారి నాట్లు వెయ్యడంతో కూలీల కొరత ఏర్పడుతోంది రైతులు వరి సాగే కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకోవాలని వెద జల్లే పద్ధతి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం రైతులు ఆందోళన చెందొద్దు ఆలస్యమైనా వరినాట్లు వేసుకోవచ్చు వ్యవసాయ అధికారి చటర్జీ కరకగూడెం మండలం

**వలస కూలిలతో..వేయించా**

**ముంజాల సాయిబాబా**

ఈ ఏడాది 50 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నాను నాటు వేసేందుకు కూలీల కోసం ఎంతతిరిగినా దొరకడం లేదు ఇతర ప్రాంతాల నుంచి ఆటోలలో తీసుకొస్తున్నందుకు వారితో ఎకరాకు రూ.6 వేలు ఖర్చు అయ్యింది నాటు వేసే మిషన్లు అందుబాటులో ఉంటే బాగుంటుంది..